నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 20 ఆగస్టు 2023

1

ఐపీఎస్ హోదా పొందిన క్రైమ్స్ డీసీపీ దాసరి మురళీధర్

నవతెలంగాణ-వరంగల్



ఐపీఎస్ హోదా పొందిన క్రైమ్స్ డీసీపీ మురళీధర్, భుజాలపై ప్రభుత్వం జారీ చేసిన ఐపీఎస్ అక్షరాలను తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ శనివారం అలంకరించారు. హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల ఐపీఎస్ హోదా పొందిన డీసీపీ స్థాయి అధికారులకు రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి చేతులమీదుగా పోలీస్ అధికారుల భుజాలపై ఐపీఎస్ అక్షరాలను అలంకరించారు. ఈ సందర్భంగా క్రైమ్ డీసీపీ మురళీధర్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ తో పాటు డీసీపీలు, ఇతర పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

బోర్ బ్లాస్టింగ్ చేస్తుండగా కార్మికుడు మృతి

కొత్తగట్టు శ్రీనివాస స్టోన్ క్రషర్‌లో ఘటన

నవతెలంగాణ-ఆత్మకూర్



గుట్టలోని పెద్ద బండరాళ్లకు బోర్ బ్లాస్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందాడు. శనివారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీనివాస స్టోన్ క్రషర్ గుట్టలోని పెద్ద బండరాళ్లకు బోర్ బ్లాస్టింగ్‌లు పెడుతుండగా ప్రమాదవశాత్తు తాడుతేగి కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన లక్ష్మణ్ (45)గా పోలీసులు గుర్తించారు. హుటాహుటిన ఆత్మకూరు సీఐ రవిరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మృతుని సమీప బంధువు సుధారామ్ నేతం ఫిర్యాదు మేరకు బోర్ వెల్ యజమాని రమణ పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



ప్రజాస్వామ్యంలో... ఓటు వజ్రాయుధం

జిల్లా కలెక్టర్‌లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య


నవతెలంగాణ-హన్మకొండ / వరంగల్

ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజలకు వజ్రాయుధమని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జే ఎన్ ఎస్ స్టేడియంలో ఓటు హక్కు, ఓటరుగా నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య నగరపాలక సంస్థ కమీషనర్ రిజవాన్ బాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన 5కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై 5కే రన్ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. ఓటు పై ప్రతిజ్ఞ చేసారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా వేయవచ్చో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి.. ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. 5కే రన్ సందర్భంగా ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఓటరు నమోదుకు ఆన్ లైన్ ద్వారా గాని ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను ప్రచురణ ప్రతులను పంపిణీ చేసి విస్తృత ప్రచారం చేసినట్లు తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 సంవత్సరములు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఇప్పుడు నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యం పై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్య క్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఖచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని, గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, భారీ సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.



తూర్పులో మారనున్న... రాజకీయ పరిణామాలు

అభ్యర్థుల ఖరారు లో వీడని ఉత్కంఠత
అన్ని పార్టీలో కొనసాగుతున్న ఇదే తంతు



నవతెలంగాణ-వరంగల్

ఎలక్షన్లు సమీపిస్తున్న కొలది అన్ని పార్టీలలో అభ్యర్థుల టికెట్ ఖరారు విషయంలో ఆశావాహులతో పాటు ప్రజలు కూడా చాలా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నట్లు సమాచారం. ఇటీవల సోషల్ మీడియాలో వెలువడిన జాబితా లో టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మొదటిసారిగా 80 మంది అభ్యర్థులకు టికెట్ ఖరారు చేస్తున్నట్లు జాబితాను ప్రకటిస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్నది. మొదటగా 80 మంది అభ్యర్థులకు టికెట్ ఖరారు చేయడంలో వెనకాల ఆయా నియోజకవర్గంలో పోటీదారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యేలకు అందరూ సహకరిస్తున్నారా? లేదా వర్గా విభేదాలు ఏమన్నా ఉన్నాయా? అందరూ ఏకధాటిపైన ఉన్నారా? లేదా అనే విషయం అధిష్టానం తెలుసుకోవడం కోసమే మొదటగా 80 మంది అభ్యర్థులను టికెట్ ఖరారు చేస్తుందనే ఇప్పటికీ చర్చ కొనసాగుతూ ఉంది. గతంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల కేటీఆర్ వచ్చి అనేక అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసి భారీ బహిరంగ సభ నిర్వహిం చారు. సభలో కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నామని డిక్లేర్ చేయకపోవడంతో భారీగా చర్చ జరిగింది.అయిన ప్పటినుండి ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులను బీఅర్ఎస్ పార్టీలోకి చేర్చుకుంటూ, పార్టీలో ఉన్న నాయకుల నుంచి వర్గ విభేదాలు లేకుండా చేసారని తమ వర్గీయులు చెప్పుతున్నారు. కానీ బీఆర్ఎస్ లోనే కొంత మంది నాయకులు సిటింగ్ ఎమ్మెల్యే పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని అధిష్టానానికి చెప్పడం వల్లనే తూర్పులో సిటింగ్ స్థానం టికెట్ ఖరారు విషయంలో ఆచితూచి అధిష్టానం చూస్తున్నట్లు సమాచారం.ఇటీవల వెలువడిన సోషల్ మీడియాలో వెలువడిన జాబితాలో వరంగల్ తూర్పు నియోజకవర్గం టికెట్ బీ ఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే పేరు లేకపోవడం వల్ల నియోజక వర్గ నాయకుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఏది ఏమైనప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఖరారు అవుతుందని స్థానిక ఎమ్మెల్యే వర్గీయులు మాత్రం బలంగా నమ్ముతున్నారు. ఇది ఇలా ఉంటే గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి కొండ సురేఖ పోటీ చేస్తుందనే నేపథ్యం కొనసాగుతున్నది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటికీ తూర్పు నియోజకవర్గ టికెట్ అధికారికంగా కొండ సురేఖకు ఖరారు చేయనప్పటికీ కొండాకే కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఖరారు అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బలంగా నమ్ముతున్నారు.బీఆర్ఎస్‌లో ఉన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు గత కొన్ని నెలల క్రితం బిజెపిలో చేరి తనకే తూర్పు నియోజకవర్గ టికెట్ వస్తుందని కొంత మేరకు ప్రచారం చేసుకుంటున్నాడు.

కానీ గతంలో నుండి బీజేపీలో ఉన్న పాత క్యాడర్ మాత్రం ఎవరికి వారే ధీమాగా టికెట్ ఖరారు అవుతుందని ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్టానం టికెట్ తూర్పు సిట్టింగ్ ఎమ్మెల్యేకు ఖరారు చేయ కపోవడం వల్ల నాయకుల్లో సదిగ్ధత నెలకొని ఉంది బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను టికెట్ ఖరారు చేసిన తర్వాత చూసి బీఆర్ఎస్‌లో ఎవరు గెలుస్తారో తెలుసుకొని తూర్పులో టికెట్‌ను అధిష్టానం డిక్లేర్ చేస్తదనీ చర్చ సాగుతుంది. అన్ని పార్టీల అధినాయకత్వం మాత్రం సర్వేలు, రహస్య సమావేశాలు నిర్వహించి,ఎవరు గెలుస్తారో అనే విషయం తెలుసుకొని ఆచి తూచి అడుగులు ముందుకు వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి అన్ని పార్టీల్లో కూడా తూర్పులో మాత్రం ఎవరికి టిక్కెట్లు ఖరారు చేస్తారో?ఎవరు ఏ పార్టీ నుండి ఎటు వైపు పోతారో చూడాలని రాజకీయ విశ్లేషకులు చెప్పుతున్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

నవతెలంగాణ-పర్వతగిరి



ఏ కాయ కష్టం చేయకుండా సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చనే దురుద్దేశ్యంతో కొంతమంది గుప్త నిధులు చేపట్టారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే గ్రామములో గుప్త నిధుల కోసం ఓ ముఠాయత్నం చేసి విఫలమై పారిపోయారు. బండ కింద బంగారం ఉందని ట్రాక్టర్‌తో హెూల్స్ వేశారు. గ్రామ శివారులో విషయం తెలుసుకున్న కొంతమంది యువకులు వెళ్లి చూడటం తో వెంటనే ముఠా సభ్యులు అక్కడి నుండి పరారైయ్యారు. బంగారం పెద్ద ఎత్తున ఉందని తెల్సుకునే అక్కడ వచ్చి తవ్వకాలు చేసారని స్థానికులు అంటున్నారు.అలాగే బాంబుల కలకలం రేగింది.దీంతో స్థానికులు భయాందోళన చెందారు. ఈ తతంగమంతా గ్రామంలో గల మోటపోతుల సారంగపాణి, మోటపోతుల సుదర్శనం లకు చెందిన భూమి లో బంగారం ముఠా సభ్యులతో చేతులు కలిపి తవ్వకాలకు ప్రయత్నం చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు.దీంతో స్పందించిన పోలీసులు తీవ్ర గాలింపులు చేపట్టారు.

కడియం వద్దు...రాజయ్య ముద్దు !

కడియం దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-వేలేరు




కడియం వద్దు... రాజయ్య ముద్దు అంటూ శనివారం మండల కేంద్రం వేలేరులో బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతి నిధులు ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అనుకూల వర్గం అమరవీరుల స్థూపం నుండి ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం చేసారు. ఈ సందర్భంగా సమాచారం అందుకున్న వేలేరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో పోలీసులు కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్నారు. ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నిత్యం ప్రజలతో ఉంటూ నియోజక అభివద్ధికి పాటు పడుతున్నారన్నారు. రాజయ్యకే స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రజల మద్దతు ఉందని ఆయనను గెలిపించుకునే బాధ్యత తమదేనని తెలిపారు. కడియం శ్రీహరి దళిత దొర అని, దళితుల అభివద్ధి ఓర్వలేని మనస్తత్వం గలవా డని ఎన్కౌంటర్ల సష్టికర్త అని ఆనేకమందిని ఎన్కౌంటర్ల చేపించిన చరిత్రవుం దన్నారు. అతను వేలేరు మండలానికి, నియోజకవర్గ అభివద్ధికి చెసింది ఏమిలేదని కడియం ఖబర్ధార్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు.

కార్యక్రమంలో జెడ్పిటిసి చాడ సరితావిజేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి అంగో తు సంపత్, ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు, కో-అప్షన్ జాని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మరిజే నర్సింగరావు, మండల సమన్వయకర్త మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ యువజన నాయకులు గోవింద సురేష్, వార్డు సభ్యులు జోగుప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

హనుమకొండ డీఈవో మహమ్మద్ అబ్దుల్ హై

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని దీనిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ హై అన్నారు. శనివారం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల పోచంపల్లి, కాజిపేట్, హనుమకొండలో జరిగిన తల్లితండ్రులు సమావేశానికి డీఈవో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హెచ్‌ఎం డాక్టర్ వేదాంతచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారు. సమాజ భాగస్వామ్యం ఉంటే విద్యార్థుల ప్రగతి మరింత మెరుగుపడుతుందన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు ప్రతినెలా 3వశనివారం జరిగే తల్లిదండ్రులు సమావేశానికి హాజరై విద్యార్థుల ప్రగతి గురించి ఉపాధ్యాయ లతో చర్చించాలన్నారు కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారినిరాధ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ తో పాటు, ఈ సంవత్సరం నుఉడి వర్క్ బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. మై కంప్యూటర్ యజమాని నరేష్ రూ.40వేల విలువైన కంప్యూటర్ ను జిపిఎస్ పోచంపల్లి పాఠశాలకు డీఈవో చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి.సలీం, శశిధర్‌రెడ్డి, శ్రీతావు, రేష్మ, లావణ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ పథకం దరఖాస్తులను పరిశీలించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-వరంగల్



గృహ లక్ష్మీ పథకం కింద వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాల పైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత అధికారుల తో గూగుల్ మీట్ ద్వారా రివ్యూ చేశారు.ఈ రివ్యూలో గహలక్ష్మీ పథకం పైన నియోజక వర్గాల వారిగా స్వీకరించిన దరఖాస్తులను అర్హత కలిగిన దరఖాస్తులను గుర్తించి వాటిని ప్రభుత్వ నిబంధన ప్రకారం స్క్రూటీని చేసి ఫీల్డ్ విజిటింగ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ నెల 10వ తేదీ వరకు స్వీకరించిన అర్హత కలిగిన దరఖాస్తులను ర్యాండమ్ గా మళ్లీ స్క్రూటీని చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.గహలక్ష్మి దరఖాస్తుల స్క్రూటీన్‌లో ఫస్ట్ లెవెల్, సెకండ్ లెవెల్ స్క్రూట్ ని చేయవలసి ఉంటుందని అన్నారు. తాహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో స్థాయి అధికారుల ద్వారా సర్టిఫికేషన్ చేసినట్లయితే గహలక్ష్మి యాప్ ద్వారా ఎంట్రీ చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు గహలక్ష్మి దరఖాస్తుల సేకరణ నిమిత్తం మండల తహసిల్దార్ల కార్యా లయాలలో, మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు చేయవ లసిన లబ్ధిదారులు నేరుగా కార్యాలయంలో దర ఖాస్తులు సమర్పించవచ్చునని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ రివ్యూ లో ఆసరా పెన్షన్లను పునః పరిశీలించి గ్రామాల వారిగా లిస్ట్ సేకరించి ఎంతమంది పెన్షన్ తీసుకోవట్లేదో వారిని గుర్తించి వివరాలు సేకరించి ఎవరైనా స్థానచరణ మైనారా, లేదా చనిపోయినారా అనేది నిర్ధారించుకోవాలని,ఎవరైనా చనిపోయినట్లు గుర్తించినట్లు అయితే వారి కుటుంబ సభ్యులైన వారి పౌజ్ కి పెన్షన్ మంజూరు చేసే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈనెల 26న నిర్వ హించే తలపెట్టిన స్వాతంత్ర భారత వజ్రో త్సవ వేడుకల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా టార్గెట్ 3 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ ప్లాంటేషన్ లో పెద్ద మొక్కలు నాటాలని అందుకు ఏర్పాట్లను చేయాలని ఆర్డీవో సంపత్ రావును ఆదేశించారు.ఈ గూగుల్ మీటిలో డిఆర్డిఓ సంపత్ రావు, వివిధ మండలాల తాహసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపీలు డిప్యూటీ కమిషనర్ మున్సిపల్ తదితరులతో రివ్యూ చేశారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు

ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాధాదేవి

నవతెలంగాణ-వరంగల్



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాధాదేవి అన్నారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం పీ సీ పీ ఎన్‌డిటి కార్యక్రమం పైన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ,గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 రూల్స్ 1996 ప్రకారం అనుసరించి విధి విధానాలపై ప్రభుత్వ ప్రైవేటు గైనకాలజిస్ట్ శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా, ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, రాధాదేవి, జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగనాథ్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాధాదేవి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేపడితే, అబార్షన్లు చేసిన వైద్య అధికారుల పైన, ఆస్పత్రుల పైన, ప్రోత్సహించిన వారికి, బంధువు లకు, కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత పైన ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మండల స్థాయిలో ఇదే విధమైన శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించాలని, ఆడపిల్లల పైన పూర్తిగా వివక్షత చూపకూడదని, మగ పిల్లలతో పాటు ఆడపిల్లకు సమాన హక్కులతో పై చదువులు చదివించాలని, అన్ని ఆసుపత్రుల్లో, స్కానింగ్‌సెంటర్లో పిసి, పిఎన్డిటి యాక్ట్ సంబంధించిన పోస్టర్స్ , బోర్డుల ను ఏర్పాటుచేయాలని వైద్య అధికారులకు నిర్దేశించినారు. జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగనాథ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో ఎన్నోసార్లు ఆస్పత్రులపైన దాడులు నిర్వహించామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహి స్తున్న ఆస్పత్రులను వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి గుర్తించి వారి పైన కఠిన చర్యలు చేపట్టడం తో పాటు, జరిమానా విధించి, జైలుకు కూడా పంపించడం జరిగిందని అన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సమా జంలో ఆడైనా, మగైనా సమాన హక్కులు కల్పించ వలసిన భాధ్యత మన అందరిదని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జడ్జ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో...

జాతీయ వృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఆగస్టు 21న జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున వరంగల్ న్యాయ సేవా సదన్ బిల్డింగ్ నందు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, యం.కష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య సమస్యలు, ఒంటరితనం మరియు ఆర్థిక సమస్యలను అధిగమించి, నిత్యం చైతన్యవంతంగా హుషారుగా ఉండాలని తెలిపారు. వృద్ధులకు సేవ చేస్తే దైవానికి సేవ చేసినట్లే వయోవృద్ధులు సమాజానికి నిధిఅని అత్యంత అనుభవజ్ఞులు, మనం వారి అడుగు జాడల్లో నడవాలి వయోధికులను గౌరవించాలి అని అన్నారు. వాలంటరీ సీనియర్ సిటిజన్స్ వారి జ్ఞానం, అనుభవ సంపదను అందించడం ద్వారా సమా జానికి మేలు జరుగుతుందని తెలిపినారు. సీనియర్ సిటిజనులకు కొన్ని ప్రాధాన్యతలు సౌకర్యాలు పథకాలు ఉన్నాయని వాటిని గుర్తించుకోవాన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రధానన్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి మూల స్తంభాల లాంటివారు అని పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థలు సీనియర్ సిటిజనులకు రాజ్యాంగం, చట్టపరమైన రక్షణ గురించిఅవగా హన సదస్సులు నిర్వహించి, వారిని చైతన్య పరుస్తున్నాయి అని పేర్కొన్నారు. వృద్ధులు వద్ధాప్య సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను న్యాయ సేవాధికార సంస్థలకు తెలియపరచాలి అన్నారు. వాటిలోముఖ్యంగా వైద్యఆరోగ్య సమస్యల కు గురవుతున్నారని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు . ఇంతేకాకుండా వృద్ధులు హక్కులను పొందుటకు న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి న్యాయపరంగా వారి చట్టపరమైన హక్కులను పొందవచ్చాన్నారు. ఈ సందర్భంగా వయోవద్ధుల వ్యక్తిగత సమస్యలను జిల్లా ప్రధాన న్యాయమూర్తులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు, హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి సిహెచ్‌ఏఎస్.మూర్తి, హనుమకొండ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మధురిమ, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి, హనుమకొండ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్, హనుమకొండ, వరంగల్ జిల్లాల వయోవద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం ఆదాయం రూ.190.17 కోట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు ఎక్సైజ్ శాఖాపరమైన జిల్లాలు ఉండగా ఈనెల 18 వరకు 15926 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చెల్లించడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖకు రూ.190.17 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో వరంగల్ అర్బన్ జిల్లాలో 5,858 దరఖాస్తుల ద్వారా రూ.117.16 కోట్లు, వరంగల్ రూరల్ జిల్లాలో 2938 దరఖాస్తులతో రూ.58.76 కోట్లు, జనగామ జిల్లాలో 2491 దరఖాస్తులతో రూ.5.98 కోట్లు, భూపాలపల్లి జిల్లాలో 2068 దరఖాస్తులతో రూ.4.13 కోట్లు, మహబూబాబాద్ జిల్లాలో 2571 దరఖాస్తులతో రూ.5.14 కోట్లు ఆదాయం సమకూరింది. వివిధ షాపులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 21న ఆయా జిల్లాల్లో లక్కీడ్రా ద్వారా షాపులను కేటాయించనున్నారు. ఈ దరఖాస్తుకు చెల్లించిన తిరిగి వాపస్ చెల్లించబడదని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చి భారీ ఆదాయం సమకూరడంతో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచండి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్




నయిమ్ నగర్ నాలా పై వరద ప్రభావిత ఎఫ్ టి ఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు పరిశీలిన జిడబ్ల్యూఎంసి, 19 ఆగస్టు 2023 నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిడబ్ల్యూఎంసి పరిధిలోని నయిమ్ నగర్ నాలాపై అనుమతి లేకుండా ఎఫ్ టి ఎల్ లో ఉన్న నిర్మాణాల తొలగింపును పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల టాస్క్ ఫోర్స్ కమిటీల సూచనల మేరకు జిడబ్ల్యూఎంసీ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఎన్ఫోర్స్మెంట్ టీం ద్వారా గ్రేటర్ వరంగల్ లోని నాలలపై నీటి వరద ప్రభావిత ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న నిర్మాణాలు తొలగించి, భవిష్యత్ లో భారీ వర్షాలకు వరద బారిన పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వరదనీరు సులువుగా పోకపోవడం, ఆయా ప్రాంతాలు వరద నీటిలో మునగడం వల్ల టెక్నికల్ కమిటీ నివేదిక మేరకు ప్రభావిత ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలు తొలగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి.

డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించలని వరంగల్ డీసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేశ్ ఆదేశాల వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బందు పథకాల్లో లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి వైషమ్యాలకు తావులేకుండా ఐక్యతతో పార్టీ అభివద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, జడ్పిటిసి మార్గం బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమాండ్ల ఏలెందర్ రెడ్డీ, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, సమన్వయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన గౌడ నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట సర్కిల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గొడిశాల రవీందర్‌గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామిగౌడ్, ఆర్టీఏ కమిటీ మెంబర్ కాటాపూర్ రాజు గౌడ్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బొలికొండ యాదగిరిగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ కార్యకర్త పాము రాజేష్‌కుమార్ ఇటీవల ప్రమాదానికి గురికాగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కాజీపేట రహిమత్‌నగర్‌లోని రాజేష్‌కుమార్ స్వగృహానికి వెళ్లి శనివారం పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీకార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు సుంచు కష్ణ, సుంచు అశోక్, నయీమ్ జుబేర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర చారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో మరణించిన రామగిరి పరమేశ్వరచారి (58) భౌతిక దేహాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు అరూరి రమేష్ సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అన్నిరకాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ అంగోత్‌అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల ఏలెందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, కౌన్సిలర్స్ తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, తోటకూరి రాజమణి, పూజారి సుజాత రఘు, మైసా రాము, తిరుపతి సురేష్, ఎండీ.అన్వర్, కొండేటి శ్రీను, కొండేటి సుధాకర్, ఎర్ర శ్రావణ్, జగిల్ల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21న జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ఈ నెల 21న వరంగల్ ములుగురోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డీఈవో ఎం.మల్లయ్య తెలిపారు. జేఎస్ఆర్ గ్రూప్ హైదరాబాద్, ఆదర్శ మారుతి సుజికి హనుమకొండలో (52) ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడునని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుండి 50 ఏళ్లలోపు నిరుద్యోగ యువతి, యువకులు అర్హులని అన్నారు. జేఎస్ఆర్‌కు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఆదర్శకు ఎస్ఎస్‌సి బ్యాడ్జ్ లైసెన్సు కలిగి ఉండాలి.ఆకర్షణీయమైన వేతనం ఉంటుంది. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విధ్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాది కల్పన కార్యాలయంలో ఉదయం 11గంటలకు హాజరు కావలసిందిగా కోరారు. ఇతర వివరాలకు 9848895937 ను సంప్రదించలన్నారు.

గద్దర్ సంస్మరణ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22 మంగళవారం కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాలు నందు ప్రజాయుద్ధనౌక గద్దర్, సియాసత్ ఉర్దూ పత్రిక సంపాదకులు జహీరుద్దీన్ ఆలీఖాన్ సంస్మరణ సభా నిర్వహిస్తుండగా సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం కాజీపేట నందు నిర్వహించగా ముఖ్యఅతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కలువ శ్రీనివాస్ హాజరై గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఓబిసి జోనల్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, రైల్వే జాక్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగారావు, మజ్దూర్ యూనియన్ డిఎల్ఎస్ చైర్మన్ పాక వేదప్రకాష్, కో, కన్వీనర్లు భాస్కర్, రవిందర్, శ్రీనివాస్, మాధవరావు, నాగేశ్, సుధాకర్ రాజయ్య, లక్ష్మి నారాయణ, దేవి ప్రసాద్, రామాకాంత్, అయోధ్య నవాబ్ జాఫర్, సారంగపాణి, సత్యనారాయణ, వెంకటమల్లు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా విజయవంతం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

57 రకాల కంపెనీలతో 4500 వందల మంది నిరుద్యో గ యువత హాజరై హనుమ కొండ సిడిసి కాలేజీలో జాబ్ మేళాలో పాల్గొనడం జరిగింది. ఎన్లైట్ క్యాడ్ ఇంజనీరింగ్, సన్స్ ఇండియా సాఫ్ట్వేర్ సొల్యూష న్స్, మెడ్‌ప్లస్, ఐడిబిఐ వెబ్ ట్రీ రియాలిటీ, క్యూస్‌క్రాప్ ఎంపవర్మెంట్ సర్వీసెస్, జాబ్‌మినార్, ప్రీమియర్ హెల్త్ కేర్, శ్రీవిజయ బయో ఫర్టిలైజర్‌వంటి కంపెనీల నుండి 672 మందికి తక్షణమే అపాయింట్‌మెంట్ ఆర్డర్లుఇవ్వడం జరిగింది. మరో 800పైగా ఉద్యోగాలకు మరో విడత ఇంటర్వ్యూ తర్వాత ఎంపిక చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్, హ న్మకొండలో ప్రతీఏటా సుమారు 20వేల మంది గ్రాడ్యుయేట్ లు అవుతున్నప్పటికి సరైన అవకాశాలు లేకపోవడం తో నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు. నిరు ద్యోగాన్ని అరికట్టడం ఉపాధి కల్పించాలన్న కనీస అవగాహన లేని నాయకత్వం ఉండటం వల్లనే ఈ దుస్థితి అన్నారు. మావంతుగా నిరుద్యోగ యువతకు అండ గా ఉండటం కోసం గతంలో రాకేశ్‌రెడ్డి ఈ క్లాసెస్ యాప్‌ను అందించాను, ఇప్పుడు జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు సాధ్యమైనంత అవకాశాలను కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకటనారాయణ ఉ స్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గాలి వినోద్, మాజీ ఎమ్మెల్యే జయపాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్‌రెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్ లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ఇప్పటి వరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రివర్గ ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ నివేదిక బహిర్గతం చేయపోవడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తుందనడానికి నిదర్శమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభై మూడునెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో యూనిఫామ్స్ ఇవ్వలేదన్నారు. అన్ని రకాల టైటిల్ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని, స్కావెంజర్స్‌లను నియమాకం చేయలేదన్నారు. ఇతర మౌళిక సదుపాయాలు కొరవడి పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయని ఈ క్రమంలో విద్యార్థులు చదువులు ఎలా కొనసాగించగలరని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సదపాయంకల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ కల్పించలేదన్నారు. కళాశాలల్లో అధ్యాపకులు లేక సరైన బోధనలు విద్యార్థులకు అందడం లేదన్నారు. ఇక గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగించడం వల్ల అరకొర గదుల్లో విద్యార్థులు ఇక్కక్కట్లను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

నాణ్యమైన భోజనం అందడం లేదని అనేక మంది విద్యార్థులు కలుషిత ఆహారంతో అస్వస్థపాలైతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అప్పటి వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఆందోళన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జీవన్, అధ్యక్షులుగా అఖిల్, సహాయ కార్యదర్శిగా అజిత్, చందు, లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కార్తీక్, రాజు, సభ్యులుగా ప్రశాంత్, విజయ్, కిరణ్, అరవింద్, శివ, సాగర్, జస్వంత్, రాకేష్, దేశి, నవీన్, అఖిల్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-హనుమకొండ

ఆరోగ్య శాఖలోని రెండవ ఏఎన్ఎంలను లను బేషరతుగా క్రమబద్ధీకరించవలసిందేనని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద నాలుగవ రోజుకు చేరుకున్న సెకండ్ ఏఎన్ఎంల సారవత్రిక దీక్షలు వర్షాన్నిసైతం లెక్కచేయకుండా ఏఎన్ఎంల నిరసన కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా 16ఏళ్లుగా పనిచేస్తున్న సుమారు 6వేల మంది రెండవ ఏఎన్ఎం లను క్రమబద్ధీకరించా ల్సిందేనని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఏఎన్ఎంల సమ్మె నాలుగవరోజు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఐటీయూ సీ రాష్ట్ర నాయకత్వం జరిపిన చర్చల్లో రెండవ ఏఎన్ఎం ల క్రమబద్ధీకరణ తప్పమిగతా డిమాండ్లు పరిశీలిస్తామని ప్రభుత్వం చెప్పటం సరికాదన్నారు. బేషరతుగా వారిని రెగ్యులర్‌చేయాలన్నారు. 16ఏళ్ల వారి సేవలను గుర్తించాలన్నారు.

ఇన్నేళ్లుగా పనిచేస్తున్నా కాదని కొత్తగా 1520 మంది మల్టీపర్పస్ ఏఎన్ఎంల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వటం దుర్మార్గమన్నారు. వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకివస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని, ఇకపై కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతినే రద్దుచేస్తామని కెసిఆర్ ప్రకటించారని గుర్తుచేశారు.

అదేవిధంగా సెకండ్ ఏఎన్ఎం అందరినీ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ, కొత్త ఏఎన్ఎం భర్తీకి ఇచ్చిన నోటిఫి కేషన్ రద్దు చేయాలని, ప్రభుత్వం మొండివైఖరి విడాలని, ప్రభుత్వంతో మంత్రివర్గంలో చర్చలు జరిపి 16సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోపు సుజాత, చంద్రకళ, కొంగర సాలమ్మ, దేవయాని, లలిత, సుజాత, జ్యోతి, రమ,నాగ లక్ష్మి సుజాత పుష్ప, వనజ,కరుణ,శ్వేత,రాజకు మారి సరిత, వినోద, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి వెంటనే చెల్లించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు జూన్ 30వ తేదీతో ముగిసిందని జూలై ఒకటవ తేదీ నుండి నూతన వేతన సవరణ కమిషన్ ను ఏర్పాటు చేసి ఆ కమిషన్ నివేదిక వచ్చేంత వరకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుదర్శనం డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదటి పిఆర్సీ ఆలస్యంగా ఇవ్వడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు,పెన్షనర్లు లక్షల రూపాయలు నష్టపోయారని తిరిగి అలాంటి పరిస్థితి రాకుండా వెంటనే పిఆర్సీని ప్రకటించాలని అన్నారు. ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ డిఇఓ పోస్టులను, మండల విద్యాధికారి పోస్టులను,ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్‌లో జరిగే మహాసభ లకు అందరిని ఆహ్వాన పత్రికల ద్వారా అందరికి అందచేస్తామన్నారు. అనంతరంజిల్లా కార్యదర్శి కె.భారతి మాట్లాడుతూ పాఠశాలల్లోని భౌతిక వసతులను మెరుగుపరచాలని,ఐక రూప దుస్తులను అందించాలని, సర్వీస్‌మెన్‌లను నియమించాలని, పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ కార్యక్రమంలో ఆత్మకూరు,చౌళ్లపల్లి, అక్కంపేట, పెద్దాపురం, నీరుకుళ్ళ, మల్కాపేటలో పర్యటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీసభ్యులు కె.శ్రీనివాస్, మండల అధ్యక్షులు కె.శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి జి. సమ్మయ్య, ఎన్.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



ఇష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టు గుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఏఐసీటీఈ మాండేటరీ స్టూడెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు, కోశాధికారి పి.నారాయణరెడ్డిలు నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తాము చదువుకుంటున్న కోర్సుల్లో నైపుణ్యాలను మెరుగపర్చుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగినప్పుడే జీవితంలో గొప్పగా రాణించగలరన్నారు. పరిపూర్ణ ఇంజనీర్లుగా ఎదగడానికి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్, ఇన్నోవేటివ్ థింకింగ్, టెక్నికల్ స్కిల్స్, మేనేజిరియల్ అటిట్యూడ్, ఇంటారాక్టివ్ సామర్థ్యాలు, బలమైన హ్యూమన్ రిసోర్స్ బేస్‌ను పెంపొందించే సాధనంగా కళాశాల వేధిక ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు డాక్టర్ పి.నిరంజన్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ కె.శివశంకర్, డాక్టర్ ఎస్.నర్సింహరెడ్డి, రిసోర్స్ పర్సన్లు డాక్టర్ వి.చంద్రశేఖర్‌రావు, డాక్టర్ చంద్రబాయి, డాక్టర్ హెచ్.రమేష్‌బాబు, డాక్టర్ సతీష్‌చంద్ర, డాక్టర్ ఎం.రణదీర్‌కుమార్, డాక్టర్ కె.రాజేంద్రప్రసాద్, డాక్టర్ పి.ప్రభాకర్‌రావు, డాక్టర్ ఆర్.శ్రీకాంత్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు

మున్సిపాలిటీలోని అన్నివార్డులకు సమాన కేటాయింపులు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపాలిటీలోని అన్నివార్డులకు సమానంగా నిధులు కే టాయింపుల చేయాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వే ముల సాంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సీడీఎంఏ కా ర్యాలయంలో ప్రిన్సిపాల్ సెక్రటరీకి కోర్టు ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ కిందటి నెల 26న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అన్నివార్డులకు స మాన నిధుల కేటాయింపులు చేయాలని కోరామని ఈ మేరకు జిల్లాఅదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామన్నారు. అయి నా సరైన సమాదానం రాకపోయే సరికి హైకోర్టును ఆశ్రయించా మని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా నిధు లు కేటాయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు కూడా మున్సిపల్ ఉన్నతాధికారులకు సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందు కోసం నాలుగు వారాల పాటు వ్యవధి ఇస్తూ ఈ ఉత్తర్వులో పేర్కొన్నదన్నారు. కోర్టు ఆదేశాలను పాటించి నిధుల కేటాయింపుల్లో సమాన కేటాయింపులు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌లు ఎలకంటి విజయ్ కుమార్, పెండెం లక్ష్మీ, ఒర్సు అంజలి పాల్గొన్నారు.



వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి : ఎస్‌కేఎం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్రంలోని బీజేపి సర్కార్ వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని అధోగతి పాలు చేసే విధానం అమలు చేస్తున్నదని, ఢిల్లి రైతుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చటం లేదని,అందుకోసం కిసాన్‌సంయుక్త మోర్చ (ఎస్ కె యం) పిలుపుమేరకు వ్యయసాయరంగాన్ని కాపాడుకోవటానికి రాబోయేకాలంలో ఉద్యమాలు నిర్వహించాలని రైతుసంఘం జిల్లా ప్రధనకార్యదర్శి ఎం.చుక్కయ్య పిలుపు నిచ్చారు. శనివారం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యాలయం లో ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన ఎస్‌కేఎం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి చేసిన రైతు భీమా పథకం ఆచరణలో బీమా కంపెనీలు లాభాలు పొందే విధానాన్ని రూపొందించారని, మూడు నల్ల చట్టాల ను పార్లమెంట్ సాక్షిగా రద్దు చేసి తిరిగి దొడ్డి దారిన బిజెపి అమలు చేస్తున్నదని , అందుకోసం రైతు- వ్యవసాయ రంగ రక్షణ ఉద్యమాలే శరణ్యమని చుక్కయ్య ప్రసంగిచారు. హనుమకొండ జిల్లాలో ఈ నెల 26న ఏస్‌కెఎం జిల్లా సదస్సు నిర్వహించా లని నిర్ణయించారు. ఈ సమావేశంలో బాల రాజు ఏఐకేఎంఎస్ ప్రభాకర్ రెడ్డి, సదా నందం ఏఐకేఎస్ కె. హంసాల రెడ్డి. తెలంగాణ రైతు సంఘం నుండి ఇంకా జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారి చింతగట్టు క్యాంపు వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నిత్యం రాకపోకలు సాగించే బారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య రోజురోజు పెరుగుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని చింతగట్టు క్యాంపు వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి వెళ్లే బారీ వాహనాల దారి మళ్లింపు ప్రయాణికులకు, వాహనదారులకు నిత్యం నరకాన్ని తలపిస్తుందని బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్, హన్మకొండ ప్రధాన రహదారి నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ఇటు హైదరాబాద్ వైపు, అటు ములుగు, ఏటూర్‌నాగారం వైపుగా వెళ్లే బారీ వాహనాల రద్దీతో ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై ప్రమాదాలతో వాహనదారులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా చింతగట్టు ఔటర్ రింగ్ రోడ్డు కూడలి వద్ద ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత ట్రాఫిక్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కరీంనగర్ నుంచి వచ్చే బారీ వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డుపై నుండే హైదరాబాద్ వెళ్లే విదంగా చర్యలు తీసుకొని బారీ వాహనాల నుంచి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (2వ అదనపు జిల్లా జడ్జి) వారి కోర్టు ఖమ్మం

MATOP No: 98 / 2021

బిట్వీన్:
పూనెం లక్ష్మి .....క్లయిమ్ పిటీషనర్
మరియు
మీడి సారయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్స్

నోటీసు

టు,
R1: మేడి సారయ్య తండ్రి: కట్టయ్య, వయస్సు: 57 సం॥లు, వృత్తి: TSRTC బస్ డ్రైవర్ బేరింగ్ నెం: AP-20-TC-4262 మహబూబాబాద్ బస్‌డిపోట్, నివాసం: అమీనాబాద్ గ్రామం॥ చెన్నారావు పేట్ మండలం, వరంగల్ జిల్లా.

పైన తెలిపిన క్లయిమ్ పిటిషనర్, రెస్పాండెంట్ నెం.1 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు చేసినారు. ఇట్టి దావా ది: 04-09-2023 న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది: 04-09-2023 న ఉ॥గం॥ 10:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు

//కోర్టు వారి అనుమతితో//

ఖమ్మం
ది. 19-08-2023

చావా ప్రేమ్‌చంద్,
న్యాయవాది, ఖమ్మం
సెల్: 7386623805

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL 1ST ADL DISTRICT JUDGE AT KHAMMAM

M.V.O.P.NO 117/2023

Between:
1.Banoth Isathri @ Isthari ... Claim petitioners
And
1) I.Sampath
2) The New India Assurance Co. Ltd, rep.by it's branch manager, warangal ...respondents

1) Lokini Sampath S/o. Muthaiah, age: 59 years, occu. driver cum owner of innova car bearing no.TS 03 EV-8597, R/o H.No 5-11-537, Vidyaranyapuri colony ,Srinagar colony,warangal district is the respondent now herein.

The Claim petitioners above named had filed the petition against you for compensation and said petition is posted to **28-08-2023.** This you are hereby directed to appear before this court in person or by a pleader duly instructed on **28-08-2023 at 10.30 AM** to show cause against the said petition, failing which you will be set ex-parte and the matter will be heard and decided on merits.

// BY ORDER OF THE COURT//

THOTAKURI SRINIVASA RAO
ADVOCATE
KHAMMAM
Cell : 8247876506

డబ్ల్యూహెచ్ఓ సలహాదారు డాక్టర్ రామకృష్ణకు అభినదనల వెల్లువ



నవతెలంగాణ-వరంగల్

ప్రపంచ ఆరోగ్యసంస్థలో సలహాదారుగా మొట్టమొదటి సారిగా ఎన్నికైన భారతీయుడు డాక్టర్ రామకృష్ణ కావడంపట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఏ.రామకృష్ణ భూపాలపల్లి జిల్లా చిట్యాల నివాసి, గిరిజన కుటుంబంలో జన్మించి ప్రపంచ ఆరోగ్యసంస్థకు సీడీఎస్‌సీఓ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ మెంబర్ సలహా దారుగా ఎన్నిక కావడం పట్ల పరకాల ఫార్మసీ కాలేజ్ పూర్వవిద్యార్థులు చెరుకు యాదగిరి (యాదన్న), వలస తిరుపతితో పాటు పలువురు అభినందనలు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుగా డాక్టర్ రామకష్ణ నాలుగు ఏళ్ల గా కొనసాగుతారని, గత 25 ఏళ్ల గా డాక్టర్ రామకష్ణ రెగ్యులేటరీ సర్వీస్‌లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం డాక్టర్ రామకష్ణ డిప్యూటీడ్రగ్స్ కంట్రోలర్ ఆఫ్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌లో హైదరాబాద్‌లో జోనల్ ఆఫీస్‌లో పనిచేస్తునారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎన్ఫోర్స్మెంట్ ఆక్టివిటీ ని డాక్టర్ రామకష్ణ పర్యవేక్షిస్తారు. 2022 మే నెల నుంచి ఈ విధుల్లో ఆయన కొనసాగుతున్నారు. పరకాల ఫార్మసీ కాలేజ్‌లో డి.ఫార్మసీ పూర్తి చేసిన తర్వాత బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ వరంగల్ జిల్లాలో పూర్తి చేశారని తెలిపారు. మొట్ట మొదటి సారి డాక్టర్ రామకృష్ణ ముంబైలోని సీడీఎస్‌సీఓలో విధుల్లో చేరినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో స్వేరో పదం

ఇది స్వేరోల విజయానికి సంకేతం : అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదివిన పూర్వ విద్యార్థులు 2012 లో గురుకులాల కార్యదర్శి గా వచ్చిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచనల మేరకు గురుకులాల్లో చదివే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చే ప్రయత్నంలో భాగంగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే లక్ష్యాలతో నెలకొల్పిన సంస్థ స్వేరో నెట్వర్క్.ఈ స్వేరో నెట్వర్క్ 2012లో ఏర్పాటై తరతరాల అణిచివేతను ధైర్యంగా ఎదుర్కొంటూనే జ్ఞాన ఖడ్గంతో బానిసత్వపు సంకెళ్లను ధ్వంసం చేయడమే జ్ఞానయుద్ధంగా చారిత్రాత్మకమైన నిర్ణయాలతో స్వేరోలంద రిని క్రమ పద్ధతిలో ముందుకు తీసుకు వెళ్లిన వ్యక్తి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ అని స్వేరోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ నెలకొల్పిన స్వేరోపదం ఈరోజు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చోటుదక్కడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మనిషి ఆలోచన సరళిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదని ఈ గుర్తింపుతో నిరూపణ అయిందన్నారు. స్వేరో నెలకొల్పి 11 సంవత్సరాల లోనే దేశ విదేశాలకు స్వేరో ఇజాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి అహర్నిశలు శ్రమించిన ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో సైనికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

జీవీకే హోమ్ డెక్కర్స్ ప్రారంభించిన రిటైర్డ్ పోలీస్ అధికారి కెఆర్ నాగరాజు

జీవీకే డెకర్స్ చైర్మన్ గుండు గౌతమ్, గుండు కపిల్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మారుతున్న కాలానికి అనుగుణంగా కస్టమర్లను ఆకట్టుకునే విధంగా నూతన అంగుళాలతో రూపుది ద్దుకున్న ఇళ్ల నిర్మాణానికి సం బంధించిన మెటీరియల్స్ హనుమకొండలో లభించడం శుభపరిణామమని రిటైర్డ్ పోలీస్ అధికారి కెఆర్.నాగరాజ్ తెలిపారు. హనుమకొండ అలంకార్ జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీకే డెకర్స్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలుదారులకు నచ్చేవిధంగా వివిధ డిజైన్లతో రూపొందించబడిన మెటీరియల్స్ జీవీకే డెకర్స్ లో నగర ప్రజానీకానికి అందుబాటులో లభించడం శుభ పరిణామం అన్నారు. జీవీకే డెకర్స్ నిర్వాహకులు గుండు గౌతమ్, గుండు కపిల్ మాట్లాడుతూ కస్టమర్లకు అన్ని రకాల సంబంధించిన నాణ్యమైన పరికరాలు క్వాలిటీతో కూడిన నమ్మకమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా సోఫా సెట్, వాల్ పేపర్స్, డెకో విండో, పరుపులు బెడ్‌షీట్స్ వంటి వస్తువులను కస్టమర్లకు తక్కువ ధరకే లభిస్తాయని వారుతెలిపారు. పెళ్లిళ్ల శుభకార్యాలకు సంబంధించి అన్ని వస్తువులు జీవీకే డెకర్స్‌లో అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి రామవతార్, ఇంటీరియల్ తిరుపతి, తుకారం, రవీందర్, రాజు, చింత ప్రకాష్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ

చిరు వ్యాపారాలు చేస్తే గాని పూట గడవని బీదలు వర్షాలు కురుస్తున్న రోడ్లపై చిరు వ్యాపారాలు చేస్తు తడిసిపోతున్న వారి బాధలను చూసిన బారాస రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి చలించిపోయి శనివారం చిరు వ్యాపారస్తులకు గొడుగులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని స్టేషన్ రోడ్, పోస్ట్ ఆఫీస్, చౌరస్తా జే.పి.ఎన్ రోడ్, చౌరస్తాలలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కురుస్తున్న రోడ్డుమీద తమ కుటుంబాల అవసరాల కోసం తడుస్తూ వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులు బాదలు తనను కలిసి వేసిందని తన వంతు సహాయంగా మంత్రివర్యులు కేటీఆర్ పేర్లతో కూడిన గొడుగులను చిరువ్యాపారస్తులకు పంపిణీ చేసిననీ అన్నారు. ఈ కార్యక్రమంలో కష్టారెడ్డి, అభిలాష్, కార్తీక్, శ్రవణ్, సంజయ్, మటువాడ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IST ADDL. JUNIOR CIVIL JUDGE : AT HANAMKONDA

O.S.NO. 589 OF 2023

Between:-
Mohd.Jahangir ... Plaintiff
AND
To whom so ever ...Respondents

Whereas the above Plaintiff Mohd.Jahangir S/o Mohd.Ismail has filed the above suit for declaration of legal heir status to declare him as the only son/legal heir of his deceased mother Late. Smt. Shareefa Bee W/o Late.Mohd. Ismail, and the said suit is posted to 11-09-2023 for notice and objections if any.

Therefore any person having any objection shall approach the Hon'ble court on 11-09-2023 at 10.30 A.M. in person and through a Pleader. If no objections are received the court will decide the matter on merits as per the record available holding no objections from any persons.

//BY THE ORDER OF THE COURT//

Dt.19-8-2023 Sd/-

SYED JAFER AHMED
SYED KHAJA MOINUDDIN
ADVOCATES
H.No.1-1-12791
Venkatadrinagar,
Kazipet,Warangal dist.

IN COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT WARANGAL

O.S.NO. 361 OF 2019.

BETWEEN:
BANK OF INDIA,
Warangal Branch. ...Plaintiff
AND
Smt. Vishwanath Parvathi and another ...Defendants
To
1. Smt. Vishwanath Parvathi, W/o: Prakash, Age: 43 years. Occu: Business. H.No. 13-6-120, Mattewada, Warangal
2. Smt. Ankam Mamatha, W/o: Sadanandam, Age: 39 years, Occu: Business, R/o: H.No. 22-1-90/143/A, Deshaipet, Warangal

COURT NOTICE

Please take notice that the above suit is posted to 11-09-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court by 10-30 a.m. in person or through an advocate to answer the claim. Failing which the matter will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

BH. NANDA KISHOR
Advocate
H.No. 16-4-1203/4f/502,
Parameshwari Apartments,
Shivanagar,
Warangal

Dt:19-08-2023
Place: Warangal

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో అశోక్ ఎంపిక



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గణపురం మండల కేంద్రానికి చెందిన దండుగుల అశోక్ ద్వితీయ బహుమతి సాధించాడు. తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో భూపాలపల్లి జిల్లా నుండి దండుగుల అశోక్ (సూర్య పత్రిక ఫోటో జర్నలిస్ట్) ప్రథమ బహుమతి సాధించాడు. ఈఅవార్డు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఆదివారం అందుకోనున్నాడు.

కొనసాగుతున్న రెండవ ఏఎన్ఎంల సమ్మె

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె 5 వ రోజు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా శనివారం కొనసాగించారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎం ల యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేసిన ఏఎన్ఎం లకు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వ విధించిన షరతులు భేషరతుగా ఉపసంహరించుకొని యధావిధిగా రెగ్యులరైజేషన్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఏఎన్ఎం లను ప్రభుత్వం పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. నూతన ఎంపీహెచ్ ఏఫిమెల్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం లు తిరుమల, ఉషా, నర్సమ్మ, సమ్మమ్మ, సులోచన శ్రీలత, రమ, భాగ్య, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు వరదలను సమీక్షించిన అదనపు కలెక్టర్




నవతెలంగాణ-గోవిందరావుపేట

గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలను వరదలను శనివారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ స్థానిక అధికారులతో సమీక్షించి పరిశీలించారు. పస్రా, తాడ్వాయి మధ్యలో గుండ్ల వాగు ఉదతంగా ప్రవహించడం తో బ్రిడ్జి రెండు వైపులా ఇటీవలే పోసిన మట్టి కంగి పోవడం తో బ్రిడ్జి ని పరిశీలించారు. బ్రిడ్జి ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు గుండ్ల వాగు ఉదతంగా ప్రవహించి బ్రిడ్జి పూర్తిగా తెగిపోయింది భారీ వాహనాలు దారి మళ్ళించడం జరిగిందని ప్రజల ందరూ గమనించాలని రెండు రోజులు వర్షాలు ఉన్నందున అప్రమత్తం గా ఉం డాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

61230 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని లో లక్ష్మి(మేడిగడ్డ) బ్యారేజీ గేట్లనుశనివారం అధికారులు ఎత్తారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది. బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి గేట్లను ఎత్తి 61230 క్యూసెకుల నీటిని వదులుతున్నారు. బ్యారెజికి ఎగువ నుంచి 61230 క్యూసెక్కుల వరద వస్తుంది. ప్రస్తుతం 100 మీటర్ల గాను 90.10 మీటర్ల నీటి నిల్వ ఉంది.అటు అన్నారం (సరస్వతీ) బ్యారేజీ వద్ద 8 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ ఇన్ ఫ్లో 20947 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 20947 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 9.099 టీఎంసీలుగా ఉంది. దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంత ప్రజలను, చేపల వేటగాళ్లను వెళ్లవద్దని అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ప్రజలకు ఎటువ్వటి ప్రమాదం జరగకుండా చూడాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జాగ్రత్తగా అనుక్షణం పరిస్థితిని సమీక్షించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారు.

రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రూ.1 లక్ష రూపాయల లోపు పంట ఋణం తీసుకున్న 53 మంది రైతులకు మొత్తం రూ.35,69,311 లక్షల సొమ్ము రైతుల యొక్క ఋణ ఖాతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమచేయడం జరిగిందని, ఇందుకు తెలంగాణ సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపినట్లుగా తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్బంగా శనివారం పిఏసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు సిఎం కెసిఆర్ రైతు పక్షపాతని, రైతు ఋణమాఫీ ద్వారా మరొకమారు నిరూపించుకున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఋణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి జక్కు శ్రీ హర్షిని - రాకేష్, పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ లకు ప్రత్యేకంగా రైతుల తరపున,సింగిల్ విండో పాలకవర్గం,తాడిచెర్ల తరపున హదయపూర్వక కతజ్ఞతలు తెలిపినట్లుగా ప్రకటించారు.

కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్ బలరాం



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను సింగరేణి డైరెక్టర్ బలరాం (పా అండ్ ఫైనాన్స్) శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటికే ఓసి 2, 3 ఉపరితల గనుల భూ సేకరణ విషయమై చర్చించారు. ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను వేగవంతం చేయడం కొరకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయించవలసిందిగా కలెక్టర్ ను బలరాం కోరారు. కలెక్టర్ సానుకూల స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జీఎం శ్రీనివాసరావు, ఎం సురేష్ జీఎం (ఎస్టేట్స్), ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, ఎస్టేట్ మేనేజర్ కుమారస్వామి ఉన్నారు.అనంతరం డైరెక్టర్ బలరాం కేటికే ఓసి త్రీ గనిని , జీఎం బళ్ళారి శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చుట్టుపక్కల ఉన్న చెరువులు, కుంటల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షం కారణంగా వచ్చే నీటిని బయటికి పంపించే విధానాన్ని, ఏర్పాట్లను జీఎం ను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బలరాం అధికారులకు సూచించారు.అనంతరం డైరెక్టర్ బలరాం జీఎం కార్యాలయంలో ఏరియాలోని వివిధ గనులకు సంబంధించిన ప్లాన్లను పరిశీలించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అధికారులకు ఉపరితల గనుల యొక్క భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా ఆదేశించారు. సమిష్టి కృషితో ఉత్పత్తి , రవాణా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, డీజీఎం కవీంద్ర, కేటికే ఓ సి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ , ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్వి రావు, కేటీకే వన్ గాని మేనేజర్ వెంకట్రావు, ఓసి త్రీ గని మేనేజర్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ , సి ఈ ఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం మాతా ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి తరుపున డాక్టర్ విశ్వనాథ్ మహర్షి పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని సింగరేణి యులు, వారి కుటుంబీకులతో పాటు పట్టణ ప్రజలు కూడా వినియోగించుకోవాలని కోరారు.

అపోహలు ఆందోళనలు అశాస్త్రీయం

మిర్చి(యూఎస్ 341)సాగు రైతులు ఆందోళన చెందొద్దు

వ్యవసాయ అధికారి గుంటక నర్సింహా రావు

నవతెలంగాణ-వాజేడు



ములుగు జిల్లా వాజేడు మండలంలో ఇటీవలే యూఎస్ 341విత్తనాలు మొలక త్తలేదని ఆందోళన చెందిన ధర్మవరం, పేరూరు గ్రామాల రైతులు, విత్తనాల విక్రయాలు జరిపిన డిస్ట్రిబ్యూటర్ పై నష్ట పరిహారం, వ్యవసాయానికి విత్తనాలు ఇప్పించాలని అధికారులకు పిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు యూఎస్ 341 మిర్చి విత్తనాల అమ్మిన డిస్ట్రిబ్యూటర్ షాప్ పై దాడులు జరిపి లాట్ నెంబర్ 19396470002 లో కొన్ని శాంపిల్స్ వ్యవసాయ విత్తన పరిశోధన కేంద్రానికి పంపి పరీక్షలు జరపిన అనంతరం మొలక శాతం 78, విత్తన ప్యూరిటీ 99 శాతం వున్నట్లుగా ప్రయోగశాల నివేదిక ఇచ్చినట్లు వ్యవసాయ అధికారులు రైతులకు తెలిపారు.మిర్చి రైతుల సమస్య పై వ్యవసాయ క్షేత్రాల వద్ద ప్రత్యేక్షంగా పరిశీలించడం జరిగింది.నారు మడులపై విత్తనాల మొలక శాతం పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకోనగా మండలం లో రైతులు మిర్చి వ్యవసాయానికి ముందస్తు గా మే నెలలో విత్తనాలు కొనుగోలు చేసి ఆగస్టు మొదటి వారంలో ప్రత్యేక నర్సరీలు, నారు మడులు ఏర్పాటు చేసుకొని విత్తనాలు విత్తారు. సహ జంగా ఏడు నుండి తొమ్మిది రోజుల మధ్యలో మిర్చి గింజలు మొల కెత్తుతాయని అనుభవజ్ఞులైన రైతులు చెబుతున్నారు. 341 విత్తనాలు మొల కెత్తడానికి 9 నుండి 12 రోజుల సమయం తీసుకోవడంతో రైతులలో ఆందోళనలు మొదలయ్యాయి. విత్తనాలు మొలకత్తడం లేదని విషయం రాజకీయ పార్టీలకు తెలియడంతో 341విత్తనాలకు రాజకీయ రంగు పులుముకుంది. బాధిత రైతులకు డిస్ట్రిబ్యూటర్ నష్ట పరిహారం ఇవ్వాలని పట్టుబట్టారు. వ్యవసాయ అధి కారులు విత్తనాల అపోహలు అనుమానాలపై వివరణ లు విత్తన ప్రయోగశాల నుండి పరీక్షల ద్వారా ధ్రువీకరించిన ఆధారాలతో రైతులకు తెలియ జేశారు.

ఆందోళనలు అపోహల నడుమ 341మిర్చి సాగు రైతులు

వ్యవసాయ అధికారులు 341మిర్చి విత్తనాలపై ఆందోళనపడొద్దని హామీ ఇచ్చినప్పటికి రైతులు అనేక అనుమానాలతో ఆందోళన చెందుతున్నారు. లేటుగా మొలకెత్తి న విత్తనాల ఎదుగుదల ఎలా వుంటుందని ఎన్ని రోజులకు ఎంత మేరకు ఎదుగుతుందని,లేటుగా మొలిచి లేటుగా ఎదిగిన మొక్క కాపు వుంటుందా లేదా అని అపోహలో వున్నారు.

అపోహలు అశాస్త్రీయం


వ్యవసాయాధికారి గుంటక నర్సింహారావు



రైతులు గింజలు మొలకెత్తే విధానంలో ఆలస్యం జరిగిందని, రైతులు భయ భ్రాంతులకు గురికాన వసరం లేదని తెలుపుతూ, శాస్త్రీ య విధానంలో 7 నుండి20 రోజుల మధ్యలో భూసా రం, వాతావరణ ప్రభావం వలన విత్తనాలు మొలకెత్తుతాయని వివరించారు. ప్రయోగశాలల నివేదిక ప్రకారం తెలుస్తుందని అటువంటి అప్పుడు మొలకెత్తిన విత్తనం కాపురాదు అనడంలో శాస్త్రీయత లేదని రైతులు ఆందోళన చెందోద్దని వివరించారు.

ఆరోపణలు, అపోహలు

సరైనవి కావు: రైతుబొల్లి బంగారి



నేను గత 20 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్న 341విత్తనాలపై ఆరోపణలు అపోహలు సరైనవి కాదు. కేవలం వాతావరణ మార్పుల వల్ల మొలకలు లేటుగా వచ్చాయి. మొలక శాతం కూడా పూర్తిస్థాయిలో వుంది.

మొలక శాతం బాగానే ఉంది

రైతు, అల్లి సూరిబాబు



నేను చాలా కాలం నుండి ఈ మిర్చి విత్తనాలతోనే వ్యవసాయం చేస్తున్న. ఎప్పుడు ఇలా జరగలేదు. రెండు మూడు రోజుల లేటు వ్యవధిలో మొలకలు వచ్చాయి. కావాలనే కొన్ని పార్టీలు రాజకీయం చేశాయి. దానికి కాలమే సమాధానం ఇస్తుంది.

నాపై బురదజల్లే ప్రయత్నమే: డిస్ట్రిబ్యూటర్

సుమారు30 సంవత్సరాల క్రితం రైతుల అవసరం నిమిత్తం ఆగ్రో ఏజెన్సీ స్థాపించి ఈ ప్రాంతానికి మిర్చి వ్యవసాయ సాగుకు అభివద్ధికీ తోడ్పాటు నందించిన అప్పటి 341తో పాటు నుండి వివిధ రకాల మిర్చి విత్తనాలను విక్రయిస్తున్నానని, ఇక్కడ రైతులతో కుటు ంబ సభ్యుల వలె కలిసి ఉంటామని, మండలంలో నేనంటే గిట్టని వారు కొందరు నా వ్యాపారాన్ని అణిచివేయడం కోసం నాపై బురద జల్లే ప్రయత్నమే, యూఎస్ అగ్రిసీడ్ కంపెనీకి 341 విత్తనాలను విక్రయించడానికి తెలంగాణ ప్రభుత్వమే అనుమతించిందని, నేను కేవలం మధ్యవర్తినేనని, రైతులకు ఎటువంటి నష్టం జరిగిన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలి



5కే రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

మన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగి ంచుకోవాలని,యువత చైతన్యం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఐ ఓట్ ఫర్ షఉర్ అనే నినాదంతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి వేణు గోపాల్ లతో కలసి ఓటరు అవ గాహన కార్యక్రమంపై 5 కె రన్ జిల్లా కేంద్రం లోని బస్ స్టాండ్ సెంటర్ వద్ద జెండా ఊపి పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఓటర్ కార్డులో ఏమైనా పొరపాట్లు ఉంటే కేంద్రాలకు వెళ్లి తప్పులను తొలగించి సరిచేసుకునే అవకాశం ఉందని అన్నారు. సోమవారం నుండి ఓటర్ నమోదు కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్విఈఈపి) ప్రోగ్రామ్ కింద కార్యకలాపాలు కళాశాలల్లో యువతీ యువకులు తెలుసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఉంటారని వారి దగ్గర ఫామ్ -6, ఫామ్- 7, ఫామ్ -8 వీటన్నిటిని తెలుసుకొని ఉండాలన్నారు.ఫామ్ -6 ద్వారా ఓటు నమోదు చేసే కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా ఫామ్ 7 ద్వారా చనిపోయిన, డూప్లికేట్, మై గ్రేటెడ్ ఓటర్స్ ను తీసివేయడానికి ఉపయోగిస్తారన్నారు..ఫామ్ 8 ద్వారా ఎపిక్ కార్డులు మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. పిడబ్ల్యుడి ఓటర్స్ విషయంలో ఫామ్- 8 క్రింద నమోదు చేసుకోవచ్చని వివరించారు. యువత వారి ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పిం చాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును సద్విని యోగం చేసుకొని 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుతోనే ప్రజా ప్రతినిధులను ఎన్ను కోవడం జరుగుతుంది అని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కునుఅందరు వినియోగించుకోవాలని అన్నారు. రానున్న కాలంలో ఎన్నికల నిర్వహిస్తున్న తరుణంలో 18 సంవత్సరాలు నిండిన యువత తను ఓటు హక్కు నమోదు చేయిం చుకోవాలని ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేలా చూడాలని ఓటర్ ను చైతన్య పరుస్తూ యువత 100 శాతం సద్వినియోగం చేసే దిశగా 5 కె రన్ నిర్వహిస్తు న్నామని చెప్పారు.ఐ ఓట్ ఫర్ షఉట్ అని నినాదం రహదారి వెంట మారుమోగాయి. ప్రజలను చైతన్య పరుస్తూ జిల్లా కలెక్టర్, యువతీ యువకులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రజలు 05 కె రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే సత్య పాల్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజా, డిపిఓ వెంకయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిఈఓ పాణీని,డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసిల్దార్ ఎస్ విజయ భాస్కర్, సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యో గులు, పోలీస్ సిబ్బంది, యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చడమే లక్ష్యం

కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చడమే భారత ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారంభారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా అంబేద్కర్ స్టేడియంలో 5 కె రన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 21నుండి సెప్టెంబర్ 19 వరకు ఎవరైతే 18 సంవత్సరాలు నిండి ఉన్నారో వారిని ఓటర్ గా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో అవగాహన కొరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రాబోయే డిసెంబర్ లేదా జనవరి నెలలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎవరికైతే ఓటు హక్కు లేదో వారికి ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని అందరినీ ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు కావున కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ మీ చుట్టుపక్కల, తెలిసిన వాళ్ళను ఓటరు నమోదు పై అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఎవరైనా ఫిజికల్ గా పోలింగ్ స్టేషన్లకు వెళ్లి ఓటరు నమోదు చేసుకోనట్లయితే మీ మొబైల్ లో ఓటర్ స్లిప్ లైన్ అనే ఆప్ ద్వారా కానీ వెబ్ సైట్ ద్వారా గాని ఓటర్ నమోదు చేసుకోవచ్చు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 26, 27 తేదీ లలో మీ ఏరియాలోని పోలింగ్ స్టేషన్ల లో బి ఎల్ ఏ లు అధికారులు అందుబాటులో ఉంటారని అదేవిధంగా సెప్టెంబర్ నెలలో మొదటి శనివారము , ఆదివారాలు కూడా బి ఎల్ ఏ లు మరియు అధికారులు అందుబాటులో ఉంటారని కావున కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేవారు మీ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులను కలిసి మీ పూర్తి వివరాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఓటర్ గా నమోదు చేసుకోవడానికి ఎటువంటి అవకాశం మళ్ళీ రాదని సెప్టెంబర్ 19వ తేదీ తర్వాత కొత్త ఓటర్ నమోదు ఉండదు కావున ఈ అవకాశాన్ని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రమాదేవి జిల్లా అధికారులు, సింగరేణి అధికారులు యువతి యువకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

నవతెలంగాణ-ములుగు



ఆగస్టు 20 నాటికి గృహలక్ష్మీ దరఖాస్తుల ధవీకరణ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ అధికారులకు సూచి ంచారు.శనివారం గోవిందరావు పేట తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ గహలక్ష్మీ పథకం దరఖాస్తుదారుల ధృవీకరణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఆగస్టు 20 లోగా దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గృహలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం సొంత జాగా ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణానికి 3 లక్షల రూపాయలను అందిస్తుందని, అర్హులైన పేదలకు ఈ పథకం అందే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొ న్నారు.గహలక్ష్మి పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సొంత జాగా ఉన్న పేదలకు, ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, రూఫ్ తో సోంత ఇండ్లు లేని వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం పసర, తాడ్వాయి మధ్యలో గుండ్ల వాగు ఉదతంగా ప్రవహించడం తో బ్రిడ్జి రెండు వైపుల ఇటీవలే పోసిన మట్టి కంగి పోవడం తో బ్రిడ్జి ని పరి శీలించారు.బ్రిడ్జి ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు గుండ్ల వాగు ఉదతంగా ప్రవ హించి బ్రిడ్జి పూర్తిగా తెగిపోయింది భారీ వాహనాలు దారి మళ్ళించడం జరిగి ందని ప్రజలందరూ గమనించాలని రెండు రోజులు వర్షాలు ఉన్నందున అప్ర మత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సోలార్ బ్లింకర్స్‌తో భారీకేడ్స్ ఏర్పాటు: ఎస్పీ



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని జాతీయ రాష్ట్ర రహదారుల పైన అనేక ప్రమాదాలు రాత్రి పూట జరుగుతున్న నేపథ్యంలో, అనేక రహదారులు అడవులతో నిండి ఉన్నందున రాత్రి సమయాలలో మూల మలుపుల వద్ద, జంక్షన్ పాయింట్స్ వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నందున, ప్రమాదాలను తగ్గించే దిశగా పగటిపూట సూర్య రశ్మిని గ్రహించి రాత్రిపూట కాంతులు వేదజిల్లే బల్బులను భారీ కేడ్లపై ఏర్ప రిచిన అధునాతనమైన పటిష్టమైన భారీకెడ్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా అనేక చర్యలు చేపడుతున్నమని ఈ అధునాతన సోలార్ బల్బులతో కూడిన భారీ కేడ్ల వలన ప్రమాదాల శాతం చాలావరకు తగ్గిం చవచ్చని, రానున్న కాలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా మరిన్ని కార్య క్రమాలు చేపడతామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం,ములుగు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నలువాల రవీందర్, రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సతీష్‌లు పాల్గొన్నారు.

పర్యాటక అవార్డ్‌లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- ములుగు

సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని పర్యాటక శాఖ అర్హులైన పర్యాటక సంభంధరంగాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా పర్యాటకశాఖ అధికారి ఎం శివాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ మొత్తం 21 రకాల విభాగాల నుండి ఈ దరఖాస్తులు కోరుతోందని,తెలంగాణ స్టేట్ టూరిజం అవార్డ్ కింద 1ఎక్సలెంట్ ఇన్ రైటింగ్, పబ్లికేషన్, 2.బెస్ట్ ఫిల్మ్ ఆన్ తెలంగాణ టూరిజం, హెరిటేజ్, 3.బెస్ట్ ట్రావెల్ ఏజెంట్లు, 4.స్టార్ హోటల్స్ 1 నుండి 5 స్టార్ కేటగిరీ నుండి 3 అవార్డులు, 5.వెస్ట్ సైడ్ అమునిటీస్, 6.థీమ్ బేస్డ్ రిసార్ట్స్, 7.బెస్ట్ రెస్టారెంట్, 8.బెస్ట్ టూరిజం గైడ్, 9.బెస్ట్ సివిక్ మేనేజ్ మెంట్, 10.బెస్ట్ రూరల్ టూరిజం ప్రాజెక్ట్ ,11.బెస్ట్ కన్వెన్షన్ సెంటర్, 12.బెస్ట్ హెూం స్టే, 13.బెస్ట్ టూరిజం విద్య సంస్థలు, 14.బెస్ట్ హరిత హెూటల్స్, 15.బెస్ట్ ఈవెంట్ మేనేజ్మెంట్, 16.బెస్ట్ టూరిస్ట్ పోలీస్, 17.బెస్ట్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్, 18.బెస్ట్ మెడికల్ టూరిజం ఫెసిలిటీ, 19. నాన్ స్టార్ హెూటల్స్, 20. అమ్యుజ్మెంట్ పార్క్ లు, 21.బెస్ట్ టూరిజం ప్రాజెక్ట్ ల కింద సంబంధిత విభాగాల వారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.దరఖాస్తులు ఆగస్ట్ 31 లోగా పర్యాటక శాఖ కార్యాలయంలో స్వయంగా గానీ పోస్ట్ ద్వారా గాని అందజేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు డైరెక్టర్, డిపార్ట్ మెంట్ ఆఫ్ టూరిజం,తెలంగాణ ప్రభుత్వం,2 వ ఫ్లోర్,కళా భవన్,రవీంద్ర భారతి,సైఫాబాద్, హైదరాబాద్ లో అందజేయాలని,మరిన్ని వివరాలకు తెలంగాణ టూరిజం వెబ్సైట్ www.tstdc.in గామొబైల్ నెంబర్లలో 94408160650,9440816068 సంప్రదించాలన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు

రూ.మూడు కోట్ల నిధుల మంజూరి పోరాట ఫలితమే

నవతెలంగాణ- ములుగు

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని గత 10 సంవత్సరాలనుండి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి, వర్థంతి సందర్భంగా అనేక రూపాలలో పోరాటాలు నిర్వహిస్తున్నామని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.మా పోరాటాలతో నే ప్రభుత్వం దిగి వచ్చి శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజున పాపన్న విగ్రహానికి 3 కోట్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి సంఘం జిల్లా కమిటీ నుండి ధన్యవాదములు తెలుపుతూన్నామని, అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రం లో సర్వాయి పాపన్న విగ్రహం ప్రభుత్వమే తక్షణమే ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కేంద్రం లో రెండు ఎకరాలు భూమి గౌడ భవనం నిర్మాణం చేయాలనీ డిమాండ్ చేశారు. గీత కార్మికులు తాటి చెట్లపై నుండి పడి ప్రమాదాలుజరుగకుండా సెఫ్టిమోకులు అందించాలని, అలాగే చెట్ల పై నుండి పడిన గీత కార్మికుల కు టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే డబ్బులు గాయపడిన వారికీ 15 వేల నుండి 30 వేలు మతి చెందిన వారికీ 25 వేల నుండి 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పక్క రాష్టం గీత కార్మికుల కు ప్రమాదవాశాత్తు చెట్టు పైనుండి పడి మతి చెందితే 10 లక్షలు ఇస్తుందని ధనిక రాష్టమైన మన ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. మెడికల్ బోర్డు నిబంధనలు పూర్తి గా మార్చాలని అన్నారు. ఏజెన్సీఏరియాలో గీత వత్తి చేస్తున్నాగీత కార్మికుల కు అన్ని రకాల సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు సెప్టెంబర్ రెండో వారం లో హైదరాబాద్ లో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

అప్రమత్తంగా ఉండండి

నవతెలంగాణ-తాడ్వాయి



వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని ప్రకటించిన నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్‌లు శనివారం మండలంలోని మేడారం జంపన్నవాగు, చింతలక్రాస్, ఊరట్టం తూములవాగులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జంపన్న వాగు పరిసర సమీప ప్రాంతాన గల ఎల్బాకా, పడిగాపూర్, మేడారం, నార్లాపూర్, ఊరట్టం, కన్నెపల్లి, రెడ్డిగూడెం, కొత్తూరు, కాల్వపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంపన్న వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మళ్లీ వరద ముంపు వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ కూలీలు, రైతులు ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు చిన్న పిల్లలు ముట్టుకోకుండా చూడాలని సూచించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, ఆర్ ఐ సునీల్, స్థానికులు జంగా వెంకటరామ్ రెడ్డి, సిద్ధ బోయిన స్వామి స్థానికులు తదితరులు ఉన్నారు.

కాటాపూర్ లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహి స్తున్నారు. ముసురు వర్షాలు కురుస్తు న్నందున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ దగ్గర ఉండి పంచాయతీ కార్యదర్శి కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో గ్రామంలోని వీధి వీధి గుండా మురుగు నీటి కాలువలను ప్రధాన వీధులను పారిశుధ్య కార్మికుల తో వెంట ఉండి పనులు నిర్వహిస్తున్నారు. కాలువలో మరియు నీరు నీల్వ ఉండే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు. అనంతరం ప్రధాన వీధులలో హైపోద్రా వణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గౌరమ్మ మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త మరియు పొడి చెత్త డస్ట్ బిన్లను వాడి పర్యావ రణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో నిన్న జరిగిన కార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు, డాక్టర్ తాడికొండ రాజయ్య మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు శనివారం లింగాల గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తలపెట్టగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమించిన ఉద్యమ నాయకుడు ఎమ్మెల్యే రాజయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.ఎమ్మెల్యే టికెట్ రాజయ్యకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, విష్ణు, నాయకులు రవి ,నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ ఏసీపీ చేతుల మీదుగా మొదటి బహుమతి



నవతెలంగాణ-నర్మెట్ట

ఇటీవల జరిగిన జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్లో నర్మెట్ట టీం మొదటి బహుమతి గెలుచుకున్న విషయం విధితమే. కాగా శనివారం రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ డేని పురస్కరించుకొని జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి చంద్రప్రకాష్, కోశాధికారి వలబోజు శ్రీనివాస్, కార్యదర్శి తాంద్ర ప్రవీణ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఎసీపీ దేవేందర్ చేతుల మీదుగా నర్మెట్ట మండల అధ్యక్షులు కొంపెల్లి భాస్కర్కు, టీమ్ కెప్టెన్ వినోద్ క్రికెట్ టీం మొదటి బహుమతిని, అందుకున్నారు. పాలకుర్తి మండలం టీం రెండవ బహుమతిని అందుకున్నారు.నర్మెట్ట ఫోటోగ్రాఫర్ వినోద్ కుమార్ను బెస్ట్ క్రికెటర్గా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రఫీర్లు హాజరు కావడం జరిగింది.

జన చైతన్య కళా సారధి జనగామ శంకర్

కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆట పాట మాటలతో జన చైతన్యం చేస్తున్న కళాసారధి జనగామ శంకర్ అని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. శనివారం రాత్రి మండలం కొత్తపల్లి గ్రామంలో కాకతీయ కళాభారతి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్పాటు చేసిన జనగామ శంకర్ పాటల సిడిఆడియో సిడిఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి స్రవంతి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ కొత్తపల్లి కళారత్నం శంకర్ కళా సాహిత్య రంగాల్లో చేస్తున్న కషి అభినందనీయమని అన్నారు. జనగామ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ జనగామ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ మాట్లాడుతూ చిరుప్రాయం నుండి కళారంగంలో ప్రవేశించిన శంకర్ సామాజిక రుగ్మతలపై అనేక పాటలు రాసి పుస్తకాలు అచ్చు వేశారన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జనగామ జిల్లా అధ్యక్షులు పొకల లింగయ్య తెలంగాణ సాంస్కృతిక సారధిగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం విశేషంగా కృషి చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికార్ల ప్రశంసలకు పాత్రుడు శంకర్ అని అన్నారు. క్రాంతి కళా బందం డైరెక్టర్ వి.వెంకటాచారి మాట్లాడుతూ శంకర్ కళారంగంలో మరింత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, దాసరి మల్లేష్, పన్నింటి రత్నం, తుంగ రాములు, గట్టగల్ల సంజీవ, జేరిపోతుల పరశురాములు, నల్ల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి : పద్మశాలి సంఘం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లాలోని పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పద్మశాలి కులానికి చెందిన రేగొండ సంగీత తండ్రి పేరు గణేష్ వారి కుమార్తెన మైనర్ బాలికను దొంగతనం అనే నెపంతో అగ్రకులానికి చెందిన వాళ్ళు తాళ్లతో కట్టేసి దారుణంగా కొట్టి కళ్ళలో కారం చల్లిన వారిని కఠినంగా శిక్షించాలని బచ్చన్నపేట మండల పద్మశాలి సంఘం పక్షాన డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు బాలరాజు మచ్చ నరేందర్, మంగళపల్లి కష్ణమూర్తి, బేతి కృష్ణమూర్తి, పెండెం నగేష్, గుండా కేశవులు, మల్లిపెద్ది సిద్ధిలింగం, శ్రీరామ్ శ్రీహరి, వేముల వెంకటేశ్వర్లు, గణపురం నాగేష్, వేముల సత్యానారాయణ, మండల నవీన్, కుడికాల లక్ష్మణ్, సుధాకర్, హర్షణపెల్లి చక్రపాణి, మచ్చ నగేష్ పాల్గొన్నారు.

ఏజెన్సీ విప్లవోద్యమంలో చేపూరి రంగన్న కృషి మరువలేనిది : జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



నవతెలంగాణ-బయ్యారం

గోదావరి ప్రతి ఘటన పోరాటంలో భాగంగా బయ్యారం ఏజెన్సీలో ఆదివాసి పీడిత వర్గాల కోసం ఐదు దశాబ్దాల పాటు చేపూరి రంగన్న ఎనలేని కషి చేశాడని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. రంగన్న రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి రంగన్న సంస్మరణ సభ నిర్వహించారు. రంగన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఏజెన్సీలోని ఆదివాసి, గిరిజన, పీడిత, తాడిత ప్రజల కోసం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ విశేష కృషి చేసిందని, మండల ఏజెన్సీలో ఆదివాసీలు, గిరిజనులు భూములు సాధించడానికి తునికాకు రేట్లు, వ్యవసాయ కూలీ రేట్ల పెంపుదల కోసం పార్టీ నాయకత్వంలో రంగన్న ముందుండి పోరాడాడని ఆయన అన్నారు. పార్టీ పోరాట ఫలితంగానే ఈనాడు ఆదివాసి, గిరిజనుల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. గోదావరి లోయ ప్రతి ఘటనా పోరాటం ఆదివాసీలకు ఆత్మగౌరవ చైతన్యాన్ని అందించిందని, విప్లవోద్యమంలో రంగన్న లాంటి వారు అనేక మంది పీడిత ప్రజల కోసం జీవితాంతం కషి చేసి అసువులు బాశారని, వారి ఆశయాల సాధన కోసం పోరాడాలని ఆయన పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొదుమూరి వీరభద్రం, కూనూరి యుగంధర్, ఊకె శేషు, ఏనుగుల మురళి, జెర్రిపోతుల బుచ్చయ్య, మునీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేయించిన సీపీఎం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల లోని గిరి ప్రసాద్ నగర్ లో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన సీసీ రోడ్డును సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారామ ఆధ్వర్యంలో మరమత్ చేసి నూతనంగా రోడ్డు వేశారు శనివారం సిపిఎం ఆధ్వర్యంలో శ్రమదానం చేసి కంకర పోసి డస్ట్ బోసి వాహనదారులకు రావడానికి పోవడానికి వీలుగా రోడ్డు వేశారు జెసిబి తో చదను చేసి రోడ్డును శుభ్రం చేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు గత 15 రోజులుగా అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చిపిరి యాకయ్య, నాయకులు ఎండి అనిష్ పాషా, నగరబోయిన మధు, గాంధీ, వీరన్న, కొర్ర అనిల్, పసలది మధు సత్యనారాయణ, గంగుల వెంకన్న, గుడిబోయిన పార్థీవ విశ్వనాధం కాలనీ ప్రజలు పాల్గున్నారు.

తరగతులను బహిష్కరించిన విద్యార్థులు

నవతెలంగాణ-బయ్యారం

తమ పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరుతూ మండలంలోని మిర్యాలపెంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం తరగతులను బహిష్కరించి రహదారి పై ధర్నా చేయడం జరిగింది. మండలంలోని మిర్యాల పెంట ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. గత రెండు రోజులుగా పాఠశాలకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే రావడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు రెండవ ఉపాధ్యాయులు ఎందుకు రావడం లేదని అడగగా ఆమెను డిఈవో డిప్యూటేషన్ పై పంపడం జరిగిందని, ఇప్పటి నుంచి ఒక్క ఉపాధ్యాయుడే పాఠశాలకు రావడం జరుగుతుందని తెలపడంతో, సుమారు 40 మంది ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు ఎలా సరిపోతారని పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు తరగతులను బహిష్కరించి రహదారి పై బేటాయించి ధర్నాకు దిగారు. వారి పాఠశాలకు తక్షణమే మరొక ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరుతున్నారు.



కాంగ్రెస్కు జనగామలో మెజార్టీ చూపించాలి

డీసీసీకి దిశా నిర్దేశం చేసిన ఎంపీ కోమటిరెడ్డి - అట్టహాసంగా కొమ్మూరి పదవి ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి పెట్టని కోట ఉన్న జనగామ జిల్లాలో వచ్చే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీని చూపించాలని స్థానిక లోక్ సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా నియమింపబడ్డ మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. ఉదయం నియోజకవర్గంలోని కొమరవెల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన క్యాన్వాయ్ అక్కడి నుండి చేర్యాల, బచ్చన్నపేట మీదుగా జనగామకు చేరుకుంది. పట్టణ శివారులో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం బైకు ర్యాలీగా నెహ్రు పార్కు, ఆర్టీసీ చౌరస్తా మీదుగా భ్రమరాంబ ఫంక్షన్ హాల్ వరకు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జిల్లాలోని జనగామతో పాటు పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాల్లో నాయకులను సమన్వయం చేసుకొని మరింత ఎక్కువగా కష్టపడి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో విస్తృతంగా పర్యటించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు లేవని, నిరుద్యోగ భృతి లేదని, నోటిఫికేషన్లు జారీ చేయడం వరకే గాని భర్తీ మాత్రం పూర్తి చేయడం లేదని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో అప్పుల పాలయిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని కెసిఆర్ భ్రష్టు పట్టించారన్నారు. జనగామ నియోజకవర్గ అభివద్ధి కోసం స్థానిక ఎంపీగా తాను కృషి చేస్తానని, మరో మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, టిఆర్ఎస్ను, ముఖ్యమంత్రి కేసీఆర్ను మూడోసారి గెలిపించొద్దని, మూడో స్థానం వరకే పరిమితం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యకర్తలంతా ముక్కావోణీ ధైర్యంతో సైనికుల పనిచేసి పార్టీని అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకొచ్చి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ కళ్ళలో ఆనందం చూడడం మనందరి బాధ్యత అని చెప్పారు. ఎన్నికల సమయం ఇస్తాను నాకు కొద్ది ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలపై కపట ప్రేమ చూపిస్తూ మోసపు వాగ్దానాలతో మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుతమున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను మరిచిందని, దళితులకు మూడెకరాల భూమి పథకం అటుకెక్కిందని, ప్రతి ఒక్కరి తలపై లక్షల భారాన్ని మోపారని, గ్రామాల్లో పాలక బిఆర్ఎస్ పట్ల వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ వ్యతిరేకతను తమ మెజార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఇందిర, ఝాన్సీ రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్లు వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎర్రమళ్ళ సుధాకర్, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంగరబోయిన మల్లేశం, కౌన్సిలర్లు రామ్ చంద్రమ్, జక్కుల అనిత, వంగాల కళ్యాణి, చేర్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ పిట్టల సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, పార్టీ నాయకులు చిర్ర సత్యనారాయణ రెడ్డి, దూడల సిద్ధయ్య గౌడ్, బొట్ల నర్సింగారావు, లింగాల నర్సిరెడ్డి, ఉడుత రవి, సుంకర శ్రీనివాస్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిపుత్రుల అక్షరాస్యతే తన లక్ష్యం..!

వారి అభివృద్ధి కోసం నిరంతర కృషి - ప్రజల మన్ననలు పొందుతున్న ఉపాధ్యాయుడు రవీందర్ నాయక్





నవతెలంగాణ-బయ్యారం

ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల గిరిపుత్రులకు అక్షరాస్యతే తన లక్ష్యంగా నిత్యం వారి అభివృద్ధి కోసం తన నిరంతర కృషిని కొనసాగిస్తూ ఎక్కడ పని చేసినా అక్కడ ప్రజల ఆధారాభిమానాలు పొందుతూ... ప్రజల మన్ననలు పొందుతున్న ఉపాధ్యాయుడు గుగులోత్ రవీందర్ నాయక్. తాను ఎక్కడ పని చేసినా తారతమ్య భావాలు లేకుండా విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో తనవంతు కృషిని చేస్తూ, తాను పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తక్కువ కాకుండా వాటికి దీటుగా విద్యా బోధనను తన చమత్కార పద్ధతుల్లో ప్రదర్శనగా పాఠ్య బోధన కొనసాగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గుగులోత్ రవీందర్ నాయక్ పై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం. మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న రవీందర్ నాయక్ తాను పని చేస్తున్న పాఠశాల పరిధిలో ఉన్న ఎంతో మంది నిరక్షరాస్యత చిన్నారులను అక్షరాస్యులుగా మార్చుతున్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ బడిలో చిన్నారులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ, ఆయన చొరవ వల్లే గ్రామంలో అక్షరాస్యత పెరిగిందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చిన్నారులకు విద్యాబోధన జరుగుతుందని అక్కడ ప్రజలు చెబుతున్నారు. విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన సున్నితంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శనలు, చార్టులు ద్వారా విద్యా బోధన అందిస్తూ, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడంలో తన వంతు కృషిని ప్రదర్శిస్తున్నారు. కరోనా విపత్కర కాలంలోనూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాఠశాల పరిధిలోని ఎంతో మంది ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేసి, రోగాల పట్ల అవగాహన కల్పిస్తూ మానవత్వాన్ని చాటుకున్నాడు. తానా ఫౌండేషన్ అమెరికా వాసు బాబు ద్వారా తన పాఠశాలకు బోధన అభ్యాసన సామాగ్రి సమకూర్చడంతో పాటు, తన ప్రత్యేక కృషితో అదనపు తరగతి గదుల నిర్మాణంకు నిధులు సైతం తీసుకువచ్చారు. చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన చేస్తూ తల్లితండ్రుల మన్ననను పొందుతున్నాడు రవీందర్ నాయక్. జిల్లా కలెక్టర్ శశాంక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సమాచార హక్కు చట్టం కమిషనర్ శంకర్ నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ కుమారి బిందు తదితర ఉన్నతాధికారులు పాఠశాలను సందర్శించి అక్కడ వసతులను పరిశీలించి రవీందర్ నాయక్ను అధికారులు, నాయకులు అభినందించారు. ఎస్ఆర్ఐ తానా సంస్థల ఆధ్వర్యంలో బోధన అభ్యాసన సామాగ్రి టీఎల్ఎం పిల్లలకు పంపిణీ చేయడం, దాతల సహకారంతో పిల్లలకు టై, బెల్టు వితరణ,బ్యాగుల పంపిణీ, పిల్లలకు ప్లేట్స్, వాటర్ బాటిల్స్ వితరణ, స్కూల్ నేమ్ బోర్డు ఏర్పాటు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

రాజన్న నాయకత్వంలో పనిచేస్తాం - జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి



నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

కేసీఆర్ నాయకత్వంలో క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నామని అధినాయకత్వం బీఫాం ఎవ్వరికొచ్చినా, పార్టీ నియమ నిబంధనల అనుసరిస్తూ, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వెన్నంటే ఉంటూ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. శనివారం నియోజక వర్గకేంద్రంలో ఎమ్మెల్యే వర్గీయులు కడియం దిష్టిబొమ్మ దహనం చేస్తున్నారని ముందస్తు సమాచారంతో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించి వ్యక్తిగత పూచికత్తు పై విడుదల చేశారు. అనంతరం మేజర్ జీపి సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్తో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ప్రజల సమస్యల పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే టిక్కెట్టు నిర్ణయం కేసీఆర్ దేనని ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ నిబంధనల మేరకు కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో కడియం ఏర్పాటు చేసిన గ్రామ పార్టీ చేరికల సమావేశంలో తమకు సమాచారం లేదని, అదీగాక నియోజకవర్గ ప్రజల మన్ననలతో గతంలో గెలిచిన వ్యక్తిగా కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలనుద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భూ కబ్జాదారులుగా, రియల్టర్లుగా, గీకేవారు, గోకేవాళ్లు తాను వస్తున్నానంటేనే పారిపోతున్నారని వర్ణించడాన్ని ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. గతంలో మల్లన్న గండి పనుల తనిఖీల్లో తమకు సమాచారం ఇవ్వలేదని, ఫ్లెక్సీల్లో తమ ఫోటోలు ఉండటాన్ని అభ్యంతరం తెలిపామని అన్నారు. నియోజక వర్గానికి సుప్రీం ఎమ్మెల్యే అని కేసీఆర్, కేటీఆర్ ఏనాడో తెలిపారని, తామే ఎప్పుడూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్ళేందుకు సిద్ధమని, టిక్కెట్టు విషయంలో పార్టీకి కట్టుబడి ఉంటామని, నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు తాము సిద్ధమేనని, స్వంత పార్టీలో చేరికల్లో తమకు సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేను బలోపేతం చేయడానికి ఎవ్వరూ నియోజక వర్గానికి వచ్చినా సమంజసమే అయినా,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అధికార పార్టీలో సీనియర్ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రి స్థాయి నాయకుడైన కడియం చేసే కార్యక్రమాలు ఓ ప్రయివేట్ వ్యక్తి ఇంటి వేదికగా చేయడేమంటని, గ్రూపులుగా విభజించొద్దని తెలిపారు. తమ నాయకుడు రాజయ్య కాలికి గజ్జె కట్టి ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యన తిరుగుతూ అనేక అభివృద్ధి పనులు చేశారని, అన్నీ వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న గొప్ప నాయకుడనీ, తన వెంటేతాము నడుస్తామని, ఐదో సారి నియోజక వర్గ గడ్డ పై గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దిష్టి బొమ్మ దహనం చేస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో అరెస్టు చేసినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. అరెస్టయిన వారిలో ఎంపిటిసి సింగపురం దయాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, యేసు బాబు, కనకం గణేష్, ప్రసాద్, గుండె మల్లేష్, అశోక్, నర్సింహ పాల్గొన్నారు.

మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్



నవతెలంగాణ-బయ్యారం

గిరిజన మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వర్థ లక్ష్మి అనే గిరిజన మహిళ భర్త చనిపోవడంతో తన ముగ్గురు పిల్లలను చూసుకుంటూ, ఇళ్లల్లో పని చేసుకొని బతుకుతున్నదని, ఆగస్టు 14 న ఆమె తన కూతురు పెళ్లి ఖర్చుల కొరకు దేవరకొండలో ఉండే తన అన్న దగ్గర నుంచి 3,00,000 తీసుకొని, ఎల్బీనగర్ రింగ్ రోడ్డు దగ్గర ఆగస్టు 15న రాత్రి 11 గంటలకు బస్సు దిగిందని, బస్టాండ్లో లక్ష్మితో పాటు ఇంకా కొంత మంది ట్రాన్స్ జెండర్ మహిళలు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. పోలీసులు అర్ధరాత్రి 11 గంటలకు వచ్చి మీరెందుకు ఇక్కడ నిలబడ్డారు అని గట్టిగా అదిలించి, తిట్టుకుంటూ ట్రాన్స్ జెండర్ మహిళలతో పాటు లక్ష్మీని కూడా వ్యాన్ ఎక్కించుకొని ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్లారని పేర్కొన్నారు. కూతురి పెళ్లి కార్డు చూపించినా నమ్మకుండా స్టేషన్కు తీసుకెళ్లి చావబాదారని, డబ్బులు బంగారం లాక్కొని లాఠీలతో దారుణంగా కొట్టారని, నిరుపేదలు అనగానే పోలీసులకు ఎక్కడలేని కోపం అహంకారం వచ్చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం చేయడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్, మహిళా రక్షణ కొరకు సఖి సెంటర్లు, అని చెప్పుకుంటూ రోడ్డు మీద కనపడిన మహిళలను అక్రమంగా అడ్డుకుని నిర్బంధిచారని, లక్ష్మిని అత్యంత క్రూరంగా హింసించారని, ఎన్నో కష్టాలు పడుతూ ఇళ్లల్లో పాచి పనులు చేస్తూ బిడ్డ పెళ్ళికి కూడబెట్టుకున్న ఆమె రెక్కల కష్టం దోపిడీ దొం గల్లా గుంజుకున్నారని విమర్శించారు. 48 గంటలు పోలీస్ స్టేషన్లో పెట్టుకుని మగ పోలీసులే ఆమెను కొట్టారని ఎక్కడ పడితే అక్కడ కొడుతూ శరీర అంతర్భాగాలలో తీవ్రంగా గాయ పరిచారని బాధితురాలు చెబుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఎందుకు కొడుతున్నారని అడిగితే, నోరు మెదపకుండా ఆమె నోట్లో బట్టలు కుక్కి కనీసం కారణం చెప్పకుండా రెండు రోజులు స్టేషన్ లోనే ఉంచుకొని హింసించడం మానవ, మహిళా హక్కుల ఉల్లంఘన అవుతుందని అక్కడి ఎస్ఐ, సిఐ ప్రమేయం లేకుండా క్రింది స్థాయి పోలీసులు ఎందుకు కొడతారని ప్రశ్నించారు. లక్ష్మి శరీర మంతా కందిపోయేటట్టు కొట్టిన ఇద్దరు పోలీసులను మాత్రమే సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని, ఆమె వొళ్ళంతా కుళ్ళ బొడిచిన పోలీసుల పై అధికారుల పై, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయాలని, పోలీస్ స్టేషన్లో రెండు రాత్రులు ఆడవాళ్లను పెట్టుకోవడం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ప్రకారం నేరమని, ఈ నేరానికి పాల్పడిన సంబంధిత పోలీసుల పై చర్యలు తీసుకోవాలని, లక్ష్మి డబ్బులు మూడు లక్షలు, మూడు తులాల బంగారు గొలుసు అర తులం కమ్మలు వెంటనే ఆమెకు ఇచ్చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, రమేష్ నాయక్, విక్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శత్రు నాశనమై, కేసీఆర్ ఆశీస్సులు పొందాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

శత్రువులు ప్రతిపక్షం, స్వపక్షం ఎవరైనా కానీ, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండి, ప్రజల మన్ననలు పొందినా, తనకెదురుగా వస్తున్న శత్రు నాశనమై, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఐదో సారి గెలవాలని భద్రకాళి అమ్మవారి సన్నిధిలో రాజశ్యామల యాగం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో చేయడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా రాజయ్య అన్నారు. కాకతీయుల రాజుల కాలం నుంచి ఇలవేల్పుగా ఎంతో ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారి సన్నిధిలో రాజశ్యామల యాగం చిల్పూర్ బుగులు వెంకన్న దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జరిగిన యాగం శుక్రవారంతో ముగిసిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మన్నన పొంది,సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల కష్టపడి సూచనా పిలుపు అందుకుని ఎంతో విధేయతతో పనిచేశానని అన్నారు. ఇంత కష్టపడి ఓ రాశి తయారుచేసుకుని ఉంటే వేరే ఎవరో వచ్చి అనుభవించడం జీర్ణించుకోలేని విషయమైనప్పటికీ రాజయోగం కోసం ఆనాడు చేసిన యాగాలు గుర్తించి, యాగమంటేనే శ్రమ అని, ఏదేమైనా మూడోసారి కెసిఆర్ పాలన అక్కడా.. ఇక్కడ తాను ఐదో సారి భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, ఎంపిపి కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వైస్ ఎంపిపి చల్లా చందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, పార్శి కమల్ గుప్త, ఎంపిటిసి రాజు, గణేష్, తాటికొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా తెలంగాణ ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

మైనార్టీలకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం శేకీన ప్రార్థన మందిరంలో పాస్టర్ల సంఘం నియోజక వర్గ ఇంచార్జీ పాధర్ బాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సతీమణి భారతితో కలిసి నియోజక వర్గ పరిధి పాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నియోజక వర్గ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన మైనార్టీ బంధు చెక్కులను కోఆప్షన్ సభ్యులు మైబు పాషా ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి విడతల వారీగా నెరవేర్చుతూ వస్తున్నాడని చెప్పారు. మైనార్టీ పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే ఆలోచనతో వారి కోసం మైనార్టీ గురుకులాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించారని అన్నారు. మైనార్టీలకు 5శాతం రిజర్వేషన్ అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. మజీద్లో పనిచేసే ఇమాంలకు గౌరవ వేతనం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీఓ వాసం రామ్మూర్తి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్ పెంతల రాజు కుమార్, దేవయ్య శ్రీను, ప్రసాద్ బాబు, అశోక్, దయాకర్, మహేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో సెకండ్ ఏఎన్ఎంల సమ్మె



నవతెలంగాణ-మహబూబాబాద్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మానుకోటలో శనివారం సెకండ్ ఏఎస్ఎంఎల్ తాసిల్దార్ కార్యాలయం ముందు కళ్లగంతలతో నాలుగో రోజు సమ్మె నిర్వహించారు నిరసన సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ సెకండ్ ఏఎన్ఎంలు రాములమ్మ భాగ్యమ్మలు మాట్లాడుతూ సెకండ్ ఏఎస్ఎంలు రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా సమస్యలు పరిష్కరించకపోగా నాలుగు రోజుల్లోగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కళ్ళుండి కూడా సమస్యలు పరిష్కరించటం లేదని అన్నారు. బేషరతుగా సెకండ్ ఏఎస్ఎంలను రెగ్యులర్ చేయాలని 15 సంవత్సరాల నుండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కరోనా విపత్కర పరిస్థితులలో కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా విధులు నిర్వహిస్తూ దేశంలో వైద్య సేవలలో తెలంగాణ రాష్ట్రానికి మొదటి ప్రాధాన్యత వచ్చే విధంగా కషిచేసిన సెకండ్ ఏఎస్ఎంలను కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిని లేకుండా అందరిని పర్మినెంట్ చేస్తా అని చెప్పినా కానీ నేటికీ చేయకపోవడం వలన సమ్మెబాట పట్టామన్నారు. చేసి పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలన్నారు సెకండ్ ఏఎస్ఎంలు ఎవరైనా మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. మా యొక్క సమస్యలను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దార్ల జ్యోతి, అశ్విని, సమ్మక్క, నసీమా, కవిత, యాకమ్మ, సునీత, పార్వతి, స్నేహలత, విజయ పాల్గొన్నారు.

పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ బట్టల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్యంలో మహా ఘనుడు అనే ప్రోగ్రాంను పెద్దాడ యోహాను ప్రతినెల, గురు, శుక్రవారాల్లో, ఏర్పాటు చేస్తుండగా వారి ద్వారా కొండల్లోని మన్యం నిరుపేద ప్రజలకు బట్టలు దుప్పట్లు విద్యార్థులకు పెన్సిల్ పెన్నులు అందజేయడం జరిగింది. విశాఖపట్నం నర్సీపట్నం జిల్లాలోని పెద్దపేట, రామాపురం, కొండసంత, కొయ్యూరు, గ్రామాలలోని ప్రజలకు దుప్పట్లు, చీరలు, షర్ట్స్, విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ అందజేయడం జరిగింది. యోహాన్ ద్వారా వారందరి స్వస్థత,రక్షణ,కొరకు ప్రార్థించగా పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్లు మాట్లాడుతూ మాకు ఉన్న దాంట్లో కొంచెం నిరుపేదలకు సహాయం చేయాలని మా నాన్న చక్రపాణి చెప్పేవాడని ఆయన మాటను స్వీకరించిన మేము ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామనమని ఆ దేవునిధయతో దేశవ్యాప్తంగా నిరుపేద ప్రజలకు వివిధ రకాలుగా సహాయం(సేవ)చేయాలని ఆశ కలిగి ఉన్నామని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయేసు రాజు, అరవింద్, హుస్సేన్, సాగర్, సుభాష్, లాజరస్ జ్యోతి, గ్రేసి, దివ్య, రోసి తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులు చేయించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మట్టెవాడ

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 40వ డివిజన్లో చెల్పోల్లగడ్డ వద్ద మురుగునీరు వెళ్లే డ్రైనేజీ గత నాలుగుమాసాల నుండి మురుగుకాలువ మూసుకుపోయి డ్రైనేజీనీరు అంత ప్రధాన రోడ్ పై ప్రవహిస్తుందని స్థానికులు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన స్మార్ట్‌సిటీ కాంట్రాక్టర్స్‌చే డ్రిల్లింగ్ చేయించారు. దీనివల్ల డ్రైనేజీ అంతామట్టితో చెత్తాచెదారంతో నిండి ఉన్నందున శానిటరీ కార్మికులు కాలువను శుభ్రపరిచినారు త్వరలోనే పూర్తి స్థాయిలో డ్రైనేజీ నిర్మాణం స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు శ్రీనివాస్, రామినేని గోపాల్, వందన్, కుండే రాజు, లైన్మెన్ కరుణాకర్, జవాన్ ప్రశాంత్, పోతు మల్లయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని తల్లిదండ్రులకు తెలపాలి : డీఈఓ వాసంతి

నవతెలంగాణ-వరంగల్



పాఠశాలలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభను తల్లి దండ్రులకు తెలపాలని వరంగల్ డీఈవో వాసంతి అన్నారు.ప్రతి మూడవ శనివారం పేరెంట్, టీచర్‌సమావేశం నిర్వహించారు.రైల్వే గేట్, పెరుకవాడ, రంగశాయిపేట్, క్రిస్టియన్ కాలని, శంభునిపేట్, కరిమాబాద్ లోని పాఠశాలలను పర్యవేక్షించారు.అనంతరం డీఈఓ వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి వద్ద అభ్యసనం చేయడం కోసం తల్లి దండ్రులు సహకారం ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాదులో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ లోని ప్రతాప్ నగర్ కమిటీ హాల్ లో శనివారం ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మంద రాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి అయిత క్రాంతి, నాయకులు జన్ను అవినాష్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

సర్పంచ్‌కు గ్రామస్తుల సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని తిమ్మరాయని పహాడ్ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది, స్థానిక పాలనా సజావుగా జరిగేలా పనులు చేస్తున్న సర్పంచ్ కొండవీటి పావని ప్రదీప్ కుమార్ ను శనివారం చర్చి ఫాదర్ యాగి రెడ్డి, ఉప సర్పంచ్ శౌరి రాజులు ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివద్ధి చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రెడ్డిమసి కిషోర్, రాజు, జాన్ను రాజు, వార్డు సభ్యులు మంద చిన్ను, దరవత్ రమ రమేష్ ,ఎండీ హసియబేగం, అఫ్సర్,పూదోట కిరణ్, చింతల జన్ను కట్టయ్య, రాములు ఇలసరపు సతీశ్, మంతెన రవి కిరణ్, చంటి, శేఖర్, సురేష్, రాజేష్ ,చింటు ,బన్నీ, మహేష్, బాలజోజి, బలయేసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండ సురేఖ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

23 వ డివిజన్‌లో ఆటోనగర్ వరంగల్ లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో మాజీ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోండ శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల పిల్లలతో కేకు కట్ చేయించి కొండా సురేఖకి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం అంధుల పాఠశాల విద్యార్థులకు 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. గోపాల స్వామి గుడి జంక్షన్ కొండా లక్ష్మణ్ బాపూజీ,చేనేత విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం డివిజన్ ప్రెసిడెంట్ దామెర రాజ్ కమల్, జిల్లా సోషల్ మీడియా దొంతుల రాజేష్, మంత్రి కమలాకర్, దేవసాని విజయ్ భాస్కర్, కల్ల భాస్కర్ రెడ్డి, గోండా రాజు, తదితరులు పాల్గొన్నారు.

27న మున్నూరు కాపుల ఛలో హైదరాబాద్

నవతెలంగాణ- హనుమకొండ

ఈనెల 27న జిల్లాలోని మున్నూరు కాపులు పెద్ద ఎత్తున న హైద్రాబాద్ కు తరలివచ్చి మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సభ విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పొట్ట పురుషోత్తవరావు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ హరిత హెూటల్ లో ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుట్టం పురుషోత్తమా రావు పటేల్ మాట్లాడారు..ఈ సమావేశం లో వరంగల్ జిల్లా ప్రజపరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, భూపాల పల్లీ అద్యక్షులు పెండేల సంపత్ పటేల్ , వరంగల్ రూరల్ అద్యక్షులు దామర్సెట్టీ ఉత్తరయ్య పటేల్, నియోజక వర్గం కోఆర్డినేటర్ లు కనుకుంట్ల రవి కుమార్ పటేల్, పోతు కుమార స్వామి పటేల్, నాగిషెట్టీ ప్రసాద్ పటేల్, బోజ్జం రమేష్ పటేల్,రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీదర్ పటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొషెట్టి కుమార్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ చైతన్య కార్యక్రమాలకు అభినందనల వెల్లువ

ఏవీవీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావుకు అభినందన

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్, హన్మకొండ జిల్లా అధికారులు నిర్వహించిన ఓటర్లు చైతన్యం" ఐ ఓట్ ఫర్ షుఉర్" (నేను కచ్చితంగా ఓటు వేస్తాను) ఘనంగా నిర్వహించిన ర్యాలీలో ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓటర్ సింబల్ తో శనివారం పాల్గొన్నారు. ఈ ఓటర్ సింబల్ ప్రతి ఒక్కరి తో పాటు అధికారులను ఆకర్షించాయి. వీటిని తయారుచేసిన ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసరావును హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ గార్లు మరియు అధికారులు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి ,ఆర్డీవో శ్రీనివాస్. డిఆర్డిఓ శ్రీనివాస్ , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ అభినందించారు. రాబోయే ఎన్నికల్లో అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు చేసుకోవడం మరియు 100శాతం ఓటు వేసే విధంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థుల త్యాగాలతోనే రాష్ట్రం : వీఆర్‌పీ


నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎంతోమంది విద్యార్థుల త్యాగ ఫలితంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్ పి) వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇజ్జిగిరి కమలాకర్ అన్నారు. శనివారం వరంగల్ గిర్మాజీపేట బొడ్రాయి వద్ద వీఆర్పీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ నేడు ద్రోహుల చేతిలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం వరంగల్ నుండి హనుమకొండ లోని అమరవీరుల స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆకుతోట సౌమ్యశ్రీ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు షఫీ, విద్యార్థి విభాగం కన్వీనర్ కొండపల్లి సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యం. డి .రహీమ్ ఆధ్వర్యంలో తన స్వగహంలో కేక్ కట్ చేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరా జ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండి.రహీమ్ తో పాటు పార్లమెంట్ కోశాధికారి కాగితాల జయశంకర్, పార్లమెంట్ కార్యదర్శి హరిదాస్యం సురేష్, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యామ్ సుందర్, పార్లమెంట్ నాయకులు రవీందర్ గుప్త, చిలువేరు మహేష్, అనిశెట్టి సతీష్, గొల్లపల్లి ఈశ్వర చారి, కటకం కుమారస్వామి, కిన్నెర సుధాకర్, శివరాత్రి వెంకటేశ్వర్లు తదితులున్నారు.

శనివారం హైదరాబాదులో తన నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు శాలువా వరంగల్‌ఆర్చ్ మెమెంటును బహుకరించి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అర్షనపల్లి విద్యాసాగర్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్షనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కంటికి రేపల్లె కాపాడుకునే వారు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నిరంతరం శ్రమించే మహెూన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం నాయకులు చిన్నోజు రఘుబాబు, ప్రసాదు, రాజు, వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

బినామీల పేరుతో ఎమ్మెల్యే రమేష్ కబ్జాలు : బక్క జడ్సన్



అధికారుల అండ దండలతో అక్రమ సంపాదన

నిరూపించకుంటే సెంట్రల్ జైలుకు నేను రెడీ

దమ్ముంటే అధికారులతో బహిరంగ చర్చకు సిద్ధం

ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్ సవాల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వర్ధన్నపేట నయీం అని బీనామీల పేరుతో చెరువులు, కుంటలు కబ్జా చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నాడని ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మెన్ బక్క జడ్సన్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధి గోపాలపురం ఊరచెరువు, భీమారం శ్యామల చెరువులను ఆయన చెరువుల పరిరక్షణ కమిటీతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో వీడియోను రిలీజ్ చేశారు. మొన్న కురుసిన బారీ వర్షాలతో నగరం ముంపు ప్రాంతాలకు గురైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గ్రేటర్‌పరిధిలోని చెరువులు, కుంటలు, నాళాలు కబ్జాకు గురికావడం వల్లే నగరంలోని పలు కాలనీలు ముంపుకు గురై బాదితులు సర్వంకోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నియోజకవర్గంలో మరో నయీంగా వ్యవహిస్తున్నారని ఆరోపించారు. అధికారంతో గోపాలపురం ఊరచెరువు, భీమారం శ్యామల చెరువును తన బినామీల పేరుతో కబ్జా చేసి కోట్లు దండుకుంటున్నాడని జడ్సన్ ఆరోపించారు. గోపాలపురం ఊరచెరువులో అక్రమంగా గుడిసెలు వేయించి నాలాలను కబ్జా చేస్తూ నియోజకవర్గంలోని గోపాలపురం, భీమారం, చుట్టుపక్కల వరంగల్ నగర పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను, నాళాలను తన అనుచరులతో బినామీ వ్యక్తులను నయీం గ్యాంగ్‌లా ఏర్పాటు చేసుకొని వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ సంపాదనను పెంచుకుంటూ నియోజకవర్గాన్ని దోచుకుటున్నారని మండిపడ్డారు

కేయూ రోడ్‌ను ఆనుకొని ఉన్న నాలా బ్రిడ్జిలను వడ్డేపల్లి చెరువు నుండి మత్తడి ద్వారా ప్రవహించే నీటి మార్గాన్ని నాళాలను శుభ్రం చేయుటకు సుమారు 6 కోట్ల రూపాయలు మాయం చేసి నాలాలను శుభ్రం చేసినట్టు ఆయన ఆరోపించారు. గోపాలపురం ఊర చెరువును పూర్తిగా కాజేయుటకు గుడిసెలు వేయించి చెరువు సర్వే నంబర్ 89లో ఉంటే చెరువు భూమిలోనే వేరే సర్వే నెంబరు ద్వారా ఎమ్మెల్యే తన బినామీల పేర్లతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయిస్తూ గుడిసెలు వేయిస్తూ ఊరచెరువు స్థలంలోనే గుడి నిర్మాణం, చర్చి నిర్మాణం చేయించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకుంటున్న వర్ధన్నపేట నయీమ్, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వెంటనే జవహర్ నగర్, గోపాలపురం, భీమారం ప్రజలకు క్షమాపణ చెప్పి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు గోపాలపురం ఊరచెరువు, భీమారం శ్యామల చెరువుల అక్రమాలపై బహిరంగ చర్చకు వర్ధన్నపేట నయీమ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సిద్ధంగా ఉండాలని ప్రజల సమక్షంలో వరంగల్ జిల్లా కలెక్టర్, హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ నగర పాలక సంస్థ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల రెవెన్యూ డివిజనల్ స్థాయి అధికారులు, మండల తహసీల్దార్ అధికారులు కూడా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఈ బహిరంగ చర్చలో పాల్గొని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈనెల 26న గోపాలపురం ఊరచెరువు, భీమారం శ్యామల చెరువు కబ్జా కాలేదని, వర్ధన్నపేట నియోజకవర్గం పరిధి, వరంగల్ నగర చుట్టుపక్కల గ్రామాలలో అక్రమ కబ్జాలు జరగలేదని దమ్ముంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే వర్ధన్నపేట నయీమ్ ఆరూరి రమేష్ నిరూపిస్తే నేను సెంట్రల్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రజల సమక్షంలో నీకు దమ్ముంటే నిరూపించాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ ఒకవైపు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ధన్నపేట నయీమ్ ఆరూరి రమేష్ ఒకవైపు కేయూ రోడ్డు మరమ్మత్తులు చేస్తూ జవహర్ నగర్ నాలాలపై బ్రిడ్జ్ లను నిర్మిస్తూ, మరమ్మత్తులు చేయిస్తూ ఒకరి కంటే ఒకరు గొప్పగా కబ్జాలు చేయుటలో పోటీ పడుతున్నారని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా బక్క జడ్సన్ వెంట హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అంకూస్, రమేష్, చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు నాతి రమేష్, శ్రీధర్, పప్పుల రమేష్, బూర శరత్, మానుపాటి సురేందర్, భూవన శ్రీధర్, స్థానిక మహిళలు తదితరులున్నారు.

తూర్పు నుండి సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలి

టీపీసీసీ డెలిగేట్ నల్గొండ రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కొండా సురేఖను భారీమెజార్టీతో గెలిపించాలని టిపిసిసి డెలిగేట్స్ నల్గొండ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలో కొండసురేఖ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రమేష్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో సందీప్, నర్సయ్య, ప్రసాద్, శ్రీనివాస్, సతీష్, శేషు, ఏసు, మహేష్ పాల్గొన్నారు.

సీకేఎం కళాశాల వద్ద ....

వరంగల్ తూర్పు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సీకేఎం కళాశాల వద్ద జరిగిన కొండా సురేఖ జన్మదిన వేడుకలకు పిసిసి డెలిగేట్ నల్గొండ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివద్ధికి కొండ సురేఖ ఎందుకు కషి చేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక ఏసు, లూథన్, మారేడు నర్సన్న, ఎండి ఖలీల్, సతీష్, అరుణ్, మధు, ప్రసాద్, సాయి, శివ, వరుణ్, నగేష్, జాషువ, శ్రీకాంత్, తరుణ్, నితిన్ పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి ఓటు హక్కు వినియోగించుకోవాలి : అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే

నవతెలంగాణ-వర్ధన్నపేట



18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో స్వచ్ఛందంగా ఓటు ఓటు హక్కును వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే అన్నారు. భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో తహసిల్దార్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు అంబేద్కర్ సెంటర్ నుండి 5కేరన్ నిర్వహించి ఓటర్లలో చైతన్యంతీసుకొచ్చారు. ఈ5కే రన్‌కు ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వరంగల్ అశ్విని తానాజీ వాకడే జెండా ఊపి 5కే రన్‌ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'నేనుఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో జిల్లాల్లో విస్తత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యం తెలిపేందుకే.. ఈ కార్యక్రమాలు చెపట్టినట్లు అధికారులు తెలిపారు.

అక్టోబర్ 31వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ముందస్తుగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకుంటామని.. యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీపీ అప్పారావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ కమిషనర్ జోనా, వర్ధన్నపేట ఎంపీడీవో రాజ్యలక్ష్మి మున్సిప ల్ వైస్‌చైర్మన్ ఏలేందర్‌రెడ్డి, మామునూర్, వర్ధన్నపేట ఏసీపీలు, వర్ధన్నపేట, ప ర్వతగిరి సీఐలు, వర్ధన్నపేట ఎస్ఐ,ఐసిడిస్ వర్ధన్నపేట, వర్ధన్నపేట మున్సిపల్ సిబ్బంది ఆశా వర్కర్లు , పాఠశాలాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

చిత్ర హింసలు పెట్టిన పోలీసులను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

మహిళలకు,బాలికలకు అండగా ఉండి రక్షణ కల్పించవలసిన పోలీసులే రాక్షసులై హింసిస్తారా ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నియంత పాలనలో ఉన్నామా వెంటనే ఆ పోలీసులను సస్పెండ్ చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఎల్బీనగర్ లో మహిళను పోలీసులు చిత్ర హింసలు పెట్టడం వెనుకున్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాజ్యాంగహక్కులను కాలరాస్తూ గిరిజన మహిళా అని చూడకుండా చిత్ర హింసలు పెట్టిన పోలీసులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆ మహిళను ఎందుకు కొట్టారని జర్నలిస్టులు,ప్రజా సంఘాలు పోలీసులను ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా మౌనవ్రతం పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి,గట్టు వేణు, వెల్దే సదానందం, పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, బయ్య పైడి,వజ్ర రవికుమార్ పాల్గొన్నారు.

ఎర్రబెల్లి సర్పంచ్‌కు ఉపాధ్యాయుల సన్మానం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎర్రబెల్లి గ్రామ జెడ్పిహెచ్ఎస్‌లో హెచ్ఎం ఏ మాదవి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ గూడా కవితా-రాజ్‌కుమార్‌ను సన్మానించారు. శనివారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ సర్పంచుగా ఎన్నికై స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, కలెక్టర్ సిక్తాపట్నాయక్ చెతులమీదుగా అవార్డ్ తీసుకున్నందుకు సన్మానించినట్లు తెలిపారు. ఇదేవిదంగా గ్రామాభివద్ధికి, పాఠశాల అభివద్ధికి కషిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎసెంసి సభ్యులు, పాఠశాల పెరెంట్స్ టీచర్స్ , విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని తిమ్మరాయనిపాడు, పాపయ్యపేట, ధర్మ తండా, బోజెర్వు గ్రామాల్లోని 8 పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలెక్షన్ సెక్టోరియల్ అధికారిని కొక్కొండ రజిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ పోలింగ్ కేంద్రాల్లో కరెంట్ సౌకర్యం, ర్యాంప్,పోలింగ్ గది తదితర సదుపాయాల పై క్షుణ్ణంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కె.ఎల్లయ్య, పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పావమ్మ, అనిల్ కుమార్,ఆరోగ్య శౌరీలు, రాయన్న, రవి, కుమారస్వామి, సాంబయ్య, వీరన్న, శ్రీనివాస్, రమేష్,అంగన్వాడీ టీచర్లు పుష్పలత,కవిత మరియు సీఆర్పీ లు సంపత్,బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు హెచ్ఎం బేఖాతరు

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యాసంస్థల ప్రతిష్ట భంగం వాటిల్లే సంఘటనలు జరగకుండా ఉండాలని విద్యాశాఖ డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలను స్వయంగా ప్రధానోపాధ్యాయుడు బేకాతరు చేసిన సంఘటన స్వాతంత్ర్య దినోత్సవం రోజు జరిగింది. రాజకీయ నాయకునికి స్వతంత్ర దినోత్సవం రోజు పాఠశాల ఆవరణలో సన్మానం చేసి రాజభక్తిని ప్రదర్శించడంతోపాటు స్వతంత్ర దినోత్సవ ఖర్చులు సాదరు రాజకీయ నాయకుని ఖాతాలోనే వేసి ప్రభుత్వం అందించిన డబ్బులు నొక్కాడని పుకార్లు షికార్లు చేయడంతో పాటు పత్రికల ప్రకటనలకు వెళ్లే దాకా వెళ్లాయి. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, మీడియా, ప్రతినిధులు ప్రవేశించాలంటే ఉన్నతాధికారులు అనుమతి తీసుకోవాలని, విద్యాశాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే వార్తలు రాకూడదని స్పష్టమైన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ఈ ఆదేశాలు బేఖాతరు చేస్తూ వరంగల్ నగరంలోని కరీమాబాదు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ పండుగ అయిన 15 ఆగస్టు వేడుకలలో కాంగ్రెస్ నాయకులు బద్రీప్రసాద్ , సింగరి రాజ్కుమార్‌లతో వేడుకలు నిర్వహించుకోవడమే కాకుండా, పాఠశాల విద్యార్థులకు 500కు పైగా లడ్డూలు కావాలని కోరడంతో, వెంటనే స్పందించిన కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్ విద్యార్థులకు అందజేసినట్లు, వెంటనే పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం ఘనంగా వారిని సన్మానించినట్లు ఫోటోలతో సహాసామాజిక మాధ్యమాలలో రావడంతో నగరంలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. విచిత్రం ఏమిటంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు రూ.75వేలు, పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రెండు దఫాలుగా విడుదల చేస్తుంది. దీనిని పీఎంఎఫ్ఎస్ అంటారు. పబ్లిక్ ఫండ్ మేనేజ్మెంట్ స్కీం క్రింద 300 విద్యార్థులలోపు ఉంటే రూ.50వేలు 301-1,000లోపు ఉంటే రూ.75వేలు ఈ నిధుల నుండి జాతీయ పండుగలు అయిన స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే దినోత్సవాలకు వాడుకోవచ్చు అనే నిబంధనలు ఉన్నవి. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు చేసే పనే ఇది.

కరీమాబాదు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ తతంగం చూస్తే బయటి వారితో ఖర్చులు పెట్టించి, సంవ త్సరం ఆఖరున ప్రభుత్వ నిధులను నొక్కేస్తాడని స్థానికులు, విద్యాభిమానులు అబి.ప్రాయపడుతున్నారు.గతంలో కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ హెచ్ఎంపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గుమ్మ డి దాసు, క్రిష్ణ, వహీద్, సురేష్ తదితరులు డిమాండ్ చేసారు..

21న మండల సభ

పర్వతగిరి : మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో ఈ నెల 21 మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం నకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 11:00 గంటలకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళలకు ఉచిత శిక్షణ తోపాటు, కుట్టు మిషన్ , టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ముక్కెర ఈశ్వర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, సెట్విన్, న్యాక్ , గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళలకు 10శిక్షణ యూనిట్ల ను ఏర్పాటుచేసి, ప్రతి యూనిట్ 50 మంది లబ్ధిదారులకు శిక్షణ తో పాటు ఉచిత కుట్టు మిషన్ మరియు సర్టిఫికెట్ ను అందిస్తారని తెలిపారు. అదేవిధంగా లేబర్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పదవ తరగతి పాసైన మహిళా సభ్యులు దీనికి అర్హులని దరఖాస్తు ప్రక్రియలు ఇప్పటికే ప్రారంభమైనవని, ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే మీ గ్రామ పరిధి లో వి ఓ ఏ,లకు,సి సి లకు, మండల సమైక్య కార్యాలయంలో నేరుగా సంప్రదించి గాని, మీ గ్రామ పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకుని కానీ, లబ్ధి పొందాలన్నారు.ఎవరికి ఎటువంటి దరఖాస్తు రుసుములు కానీ, అమౌంట్ గాని, ఇవ్వనవసరం లేదని తెలిపారు.

బాధితుడిని అన్నివిధాల ఆదుకుంటాం

నవతెలంగాణ-పర్వతగిరి

బాధితుడిని కేఆర్.ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ నేత కెఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రానికి చెందిన విద్యుత్ ప్రైవేట్ ఉద్యోగి జిల్లా యాక య్య (ఖాన్) ఇటీవల విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు.ఈ క్రమం లో విషయం తెలుసుకున్న వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నేత నాగరాజు సందర్శించి ఖాన్ పరామర్శించి ధైర్యాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాన్ కుటుంబానికి కేఆర్ ఫౌండేషన్ ద్వారా వారి పిల్లలకు చదువుల కోసం అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు.ఆ ప్రాంత రైతులకు అన్ని విధాలుగా సేవలు అందించేవాడు అని రాత్రి పగలు లేకుండా శ్రమించే యాకయ్య కరెంట్ షాక్కు గుడి కావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ టి. సోమారం ఎంపీటీసీ లావుడియా సరోజన, బూత్ కన్వీనర్ మహేష్, కల్లెడ గ్రామ అధ్యక్షులు జిల్లా కుమార్ సీనియర్ నాయకులు చింత ప్రకాష్, పర్వతగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జిల్లా ధర్మయ్య, ఎల్లయ్య, కొమురయ్య తదితరులు ఉన్నారు.

బాధితుడికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామం లో కంటి ఆపరేషన్ చేసుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న గాడిపెల్లి రామ్మూర్తి, అలాగే గుండె ఆపరేషన్ చేయించుకున్న ఆబర్ల దూదాలు ను శనివారం పిఏసిఎస్ ఛైర్మెన్ మోటపోతుల మనోజ్‌కుమార్ పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షులు జడల క్రిష్ణ, మండల యూత్ ఉపాధ్య క్షులు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూర యాకయ్య, కార్యదర్శి గొడు గు యాకూబ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, బాషమియా తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలం పెద్దకో ర్పోల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండి శివకుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జై లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ నాయకుడు రామారావు రాము పెద్దకో ర్పోల్ పార్టీ అధ్యక్షుడు భీమన్న, పడాల రవి, బొడ్డుపల్లి యాదగిరి , మెండే రవి, వెంకన్న, రాజేందర్, కమల్ హాసన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భజన మండలి సభ్యుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీ సంజీవ ఆంజనేయ భజన మండలి సభ్యులు బండి సదయ్య తల్లి ఐలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. శనివారం గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలి సభ్యులు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు, సభ్యులు మాచర్ల వెంకటేష్, వైద్యుల ప్రభాకర్ రెడ్డి, తడుక సదానందం, రవి, కునూరు రాజు, శ్రీధర్, మహేందర్, రామ్ రెడ్డి, కుమారస్వామి, సాంబరెడ్డి, మల్లయ్య, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

రక్తదానం చేసిన మండల ఫోటోగ్రాఫర్లు

నవతెలంగాణ-శాయంపేట

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్ పట్టణంలోని కె ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు పైడిమల్ల సుధాకర్, మాజీ అధ్యక్షుడు పల్లెబోయిన వెంకటేష్ పాల్గొని రక్తదానం చేయగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు సూర్యదేవర బిక్షపతి, కుమార్, వినోద్, మూర్తి, పాష పాల్గొన్నారు.

కుడుతల రమేష్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

నవతెలంగాణ-ఆత్మకూర్

అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి లో నిర్వహించిన పోటీల్లో ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన (మన తెలంగాణ పత్రికలో ఫోటో గ్రాఫర్ జర్నలిస్టు)గా పనిచేస్తున్న కుడుతాల రమేష్ కు రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహుమతి వచ్చింది. హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని కటాక్షపూర్ మత్తడిలో నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్ చిత్రానికి రాష్ట్రస్థాయి బహుమతి లభించింది. ఈ అవార్డును ఈనెల 20వ తేదీన రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందుకోనున్నారు.

రజాకార్లను తలపిస్తున్న కేసీఆర్ పాలన

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో కెసిఆర్ పాలన రజాకార్లను గుర్తు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు, రిటైర్డ్ పోలీస్ కమిషనర్ కే ఆర్ నాగరాజు అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల గ్రామంలో పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కె.ఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. మొదటిసారి ఏనుమాముల ప్రాంతానికి వచ్చిన నాగరాజును పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సౌరం సుభాష్, సౌరం ప్రభాకర్, చింత ప్రకాష్, పోలెపాక అశోక్, దామెర భాస్కర్, సౌరం చిన్ని, బొమ్మగాని రమేష్ గౌడ్, ఇల్లందుల లాజర్, దామెర ప్రవీణ్, వడ్లకొండ తిరుపతి, యాసారపు ఏకాంబ్రాచారి, యూత్ నాయకులు సౌరం అఖిలాష్, టోనీ, దాసు, జనార్దన్, సుమన్, రవి, కాటయ్య పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

నేటి నుంచి నిర్వహించబోయే పోచమ్మ బోనాల ఉత్సవాలను .జయప్రదం చేయాలని 10వవార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ కోరారు.శనివారం వార్డు లోని పోచమ్మ గుడి ఆవరణంలో పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ పదేండ్లగా ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నామని భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు బాధ్యులు ఎదురబోయిన కుమారస్వామి, వలస సత్యనారాయణ, శేర్ల శ్రీనివాస్, కల్పచర్ల వాసు, సుధాకర్, గన్నోజు వేణు, పున్నం రాజు, ఆవుల శ్రీకాంత్, పస్తం ఎల్లస్వామి, మామిడాల రమేష్, మామిడాల శివ రావుల స్వరూప, ఆరెపెల్లి పద్మ డ్యాగల సమ్మక్క, దుసరి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



శ్రీకాళేశ్వర ముక్తేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహాదేవపూర్ యూనియన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లోశనివారం ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం కేకు కట్ చేసుకోవడం వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రాజేష్ మేకల ఉపాధ్యక్షులు కావేరి సంతోష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల నరసింహస్వామి, గౌరవ అధ్యక్షులు బుర్రి లింగయ్య గౌడుసమ్మయ్య, శేఖర్ ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్

కళాశాల ప్రిన్సిపాల్ శివ కళ్యాణి

నవతెలంగాణ- ఏటూరునాగారంఐటీడీఏ

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 21 మిగిలిపోయిన డిగ్రీసీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివకల్యాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023%--%24 విద్యా సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లు ఉండడంతో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించి అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల11 నుంచి 21వ తేదీ వరకు పేర్ల నమోదు జరుగుతుందన్నారు. ఎస్టీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థినులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు రెండు సెట్ల జిరాక్స్‌తో కళాశాలలో హాజరు కావాలన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ-గణపురం

విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివద్ధికి సహకరించాలని విద్యాశాఖ సీఎంవో కిషన్ రావు. అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జుమ్ము నాయక్ అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ నుండి సి .ఎం.ఓ.శ్రీ కిషన్ రావు .రాజగోపాల్. కరుణాకర్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు తీవ్ర కషి చేస్తున్నారన్నారని దీనికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. దాదాపు విద్యార్థుల తల్లిదండ్రులు 80 మంది వరకు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమం



నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం భారత ప్రభుత్వ ఆదేశానుసారం ఆజాదిక అమత్ మహెూత్సవం, జీవ వైవిధ్య పరిరక్షణ భారత వారసత్వ సంస్కృతి పరిరక్షణలో భాగంగా మేరీ మట్టి మేరీ దేశ్ అనే కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జాతీయ సమగ్రత భావంతో భక్తి శ్రద్ధలతో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్దెల రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా దేశీయ మొక్కలను కళాశాల ప్రాంగణంలో నాటడం,స్వాతంత్ర సమరయోధుల త్యాగశీలుల భారతజాతి సమగ్ర ఉన్నతికి కషిచేసిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకొని, పంచప్రాణ ప్రతిజ్ఞను బంద రూపంలో పఠించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, నరేష్ ,రమేష్, రవి, ఉమామహేశ్వరి కళాశాల సిబ్బంది రాములు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు అంటే నాణ్యత అవసరం ఉండదా



నవతెలంగాణ-ములుగు

మారేడుగొండ చెరువు కట్ట నాలుచోట్ల గండిపడి ఆర్ అండ్ బి రోడ్ ఆనవాళ్లు లేకుండా పోవడంతో వేసిన తాత్కాలిక రోడ్డుకు నాణ్యత అవసరం లేదా అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ప్రశ్నించారు. ఒక్కరోజు కురిసిన వర్షానికి మళ్లీ తెగిపోయిన బూరుగుపేట తాత్కాలిక రోడ్డు ను మండలాధ్యక్షుడు కారు పోతుల యాదగిరి గౌడ్ తో కలిసి శనివారం పరిశీలించారు. తాత్కాలిక రోడ్డు వేయడంలో అధికారులు సరైన చొరవ తీసుకోకపోవడంతో అవగాహన లోపంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నీరు బయటకు పోయే విధంగా వేసిన పైపుల నుంచి నీరు బయటకు పోకుండా ఎత్తులో ఉండడంతో తాత్కాలిక రోడ్డును వరద ముంచేతి కోతకు గురి చేసిందన్నారు. దాంతో ఆ గ్రామాలకు మళ్లీ రాకపోకలు నిలిచిపోయాయని వెంటనే ఉన్నతాధికారుల స్పందించి నాణ్యతతో ప్రణాళిక బద్దంగా తాత్కాలిక రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు శ్రీధర్ సోనా సింగ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్నారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహించిన రెడ్డిపల్లి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా శనివారం దినకర్మకి అన్నారం సర్పంచ్ వేమునూరి రమాదేవి శేకర్‌రెడ్డి, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్యలు హాజరై వారి కుటుంబానికి 50కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వేన్నపురెడ్డి శేఖర్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు, పిల్లలకు టీకాలు



నవతెలంగాణ- మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట ఎనకపల్లి గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు శనివారం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ జగదీష్ కన్నా ఆధ్వర్యంలో టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసుకలి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఏఎన్ఎం శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పిస్తామని లక్షలు వసూళ్ళు చేసింది నిజం కాదా..?

దమ్ముంటే గోనె చర్చకు సిద్ధమేనా.?

కిషన్‌రావు పల్లి ఫారెస్ట్ క్లియరెన్స్‌లో ఎమ్మెల్యే, ఎంపీపీ కృషి

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి

నవతెలంగాణ-మల్హర్

కిషన్ రావుపల్లి ఫారెస్ట్ నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రము వరకు సింగిల్ రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులు రావడానికి జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు, స్థానిక మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు కషి ఎనలేనిదని,ఇందుకు బీఆర్ఎస్ నాయకులు తెలిసితీయని కారు కూతలు కుయడం సిగ్గుచేటని,వీరిని విమర్శించే స్థాయి కానీ అర్హతగాని గొనె శ్రీనివాస్ లేదని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, గిరినేని రాజేశ్వర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత కొన్నేళ్లుగా అటవీశాఖ అనుమతుల కోసం ఎమ్మెల్యే, ఎంపిపి సంబంధించిన అటవీశాఖ మంత్రి,కలెక్టర్, అటవీశాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి తాడిచెర్ల టు భూపాలపల్లి వరకు ఫారెస్ట్ నుంచి డబుల్ రోడ్డు అనుమతులు ఇవ్వాలని కొరినట్లుగా తెలిపారు.డబుల్ రొడ్డు సాధ్యం కాదని సింగిల్ రోడ్డు మాత్రమే అనుమతులు అదికూడా భూపాలపల్లిలోని ఎస్ఎం కొత్తపల్లిలో ఫారెస్ట్ భూమికి బదులు 10.23 ఎకరాల భూమి కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అప్పసించినట్లుగా చెప్పారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు, గొనె తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు గుత్తేదారులు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి మానేరుపై చెక్ డ్యాం లను, ఇసుక క్వారీలను ప్రోత్సహిస్తే వరదల ప్రవాహంతో వేలాది ఎకరాల పొలాల్లో ఇసుక మెటలు,కరెంట్ స్థబాలు,ట్రాన్స్ పార్మర్లు కొట్టుకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయింది నిజం కాదని ప్రశ్నించారు.కాపురం ఓసిపి బ్లాక్-



1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన బాధిత భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పిస్తామని ఒక్కొక్క లబ్దిదారుని వద్ద రూ.1.20 చొప్పున మొత్తం 50 నుంచి 60 మంది దగ్గర దాదాపు రూ.70 లక్షల వరకు అక్రమంగా వసూల్ చేసింది నిజం కాదాని, ఇందులో గొనె ని వాటా ఎంత మీ నాయకుడు మధు వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ అక్రమ వసూళ్ల బాగోతంపై చర్చకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు.ఖమ్మంపల్లి బ్రిడ్జి నుంచి తాడిచెర్ల జిపి వరకు ఉన్న తారు రోడ్డును ఓసిపి అధికారులు తొలగించిన క్రమంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురైతే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు స్పందించకుంటే స్థానిక ఎంపిపి కట్టను తెంపి ప్రజల ప్రయాణం సుగుమనం చేసింది మీకు కళ్ళు కనిపించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇందారపు చెంద్రయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఇందారపు శివ కుమార్, కాంగ్రెస్ నాయకుల కేశారపు చెంద్రయ్య,బొబ్బిలి రాజు గౌడ్, పుప్పాల రాజు,ఇందారపు ప్రభాకర్,రాజ సమ్మయ్య, సాత్విక్,మదు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి భద్రత తొలగించడం హేయమైన చర్య



కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే అక్కసుతోనే భద్రత తొలగింపు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

మల్కాజిగిరి ఎంపీ, టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి భద్రతను తొలగించడం హేయమైన, హీనమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కి తగినంత భద్రత కల్పించామని చెప్పారు. కావాలనే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అక్కస్తో రాష్ట్ర ప్రభుత్వం భద్రత తొలగించిందని మండిపడ్డారు. కోర్టు చెప్పినా ప్రభుత్వం టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి సెక్యూరిటీ ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు.సెక్యూరిటీ లేకుండా రేవంత్ రెడ్డి ఎక్కడికైనా వెళ్తారని, ఉస్మానియా(ఓయూ), కాకతీయ (కేయూ) యూనివర్సిటీలకు కేసీఆర్ వెళ్లగలరా అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పటికీ, జాతీయపార్టీ అయిన కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ భద్రతను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కి తగినంత భద్రత కల్పించామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని, సెక్యూరిటితో పనిలేదని చెప్పారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలే సైన్యమని, ఆయనకు వారే సెక్యూరిటీ అని పేర్కొన్నారు. ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని సూచించారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సింగిల్ విండో డైరెక్టర్లు జగన్ యానాలసిద్ధి రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య గ్రామ కోట అధ్యక్షులు పాక రాజేందర్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకన్న, నాయకులు కత్తి రమేష్, జగన్, పిట్టల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుసుమ జగదీష్ 47 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

కీ.శే కుసుమ జగదీష్ 47 వ జయంతి వేడుకలను జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని ములుగు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ శనివారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుసుమ జగదీష్ ప్రథమ జయంతి పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యమకారులకు, పార్టీ, జగదీష్ అన్న అభిమానులకు, కళాకారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మలి దశ ఉద్యమం నుండి చివరి శ్వాస వరకు తెలంగాణ సాధన, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అభివద్ధిలో నిరంతరం కషి చేసిన వ్యక్తి కుసుమ జగదీష్ వారి సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు నేడు అన్ని మండల, గ్రామ కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తద్వారా కుసుమ జగదీష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరే విధంగా ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రతి కార్యకర్త కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండాలని బాదం ప్రవీణ్ ఆకాంక్షించారు.



ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ములుగు

రామప్ప ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఆ సంఘం అధ్యక్షులు కందుల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలాజీ నిరంజన్ ఫోటో స్టూడియో ముందు జాతీయ రహదారిపై ఫోటోగ్రఫీ పితామహుడు డాగూర్ చిత్రపటానికి ఫోటో గ్రాఫర్ లు పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరకాల మధుర స్మృతులను బహ్య ప్రపంచానికి అందించే కెమెరాను అందించిన మహానుభావుడు డాగూరే అని అన్నారు. ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకొని ఎందరో మంది ఆదారపడి జీవిస్తున్నారన్నారు. రోజురోజుకు పెరుగుతున్న అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి నూతన ఓరవడులను నింపుతూ ఫోటోగ్రఫీ వత్తిని నమ్ముకుని జీవిస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్ డాగూరే గారిని స్మరించుకోవాలని అన్నారు. అనంతరం ఫోటో గ్రాఫర్లు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రామప్ప అసోసియేషన్ ఫోటోగ్రాఫర్లు కందుల రవిందర్, జక్కుల సదానందం, కసుమ రాజు, అజ్మీర వెంకట్, పాల్తియా రాజు, బాలిని యుగంధర్, మాట్ల సంపత్, బద్రి, వాకుడోతు రాజు నాయక్, చుంచు రమేష్, అరికల రాజేందర్, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

భావాలను తెలిపే గొప్పదనం ఫొటోగ్రఫీ కి ఉంది

మొగుళ్ళ పల్లి:

ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫొటోగ్రఫీకి ఉందని మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు నాసాని విద్యాసాగర్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలకేంద్రంలో



ఫోటోగ్రాఫర్ సష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చ గలిగేది ఒక్క ఫోటోగ్రఫీనేనన్నారు. ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్‌లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 న ప్రపంచ స్థాయిలో జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం డాగ్యురో శాస్త్రవేత్త ఆవిష్కరణలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటె ధర్మారావు, ఫోటోగ్రఫర్ లు నాగపూర్ శ్రీనివాస్,, మాచర్ల వెంకట్, మార్కండేయ, తిరుపతి, సురేష్,శ్రీనివాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల:

మండల కేంద్రంలో శనివారం184 వ ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిసారిగా కెమెరా ని కనుగొని ప్రపంచానికి పరిచయం చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు దాసరపు సదానంద%శీ% మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు బ్యాంకు నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా నష్టపోయిన మొరంచపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ రవీందర్ కు ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఫోటోగ్రాఫర్స్ అందరూ పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో మొదలైన దరఖాస్తుల ప్రక్రియ

నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటీడీఏ

ఇంటర్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థినుల నుంచి ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో చేరుటకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివకల్యాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని పీఎంఆర్‌సీ భవనంలో కొనసాగుతున్న గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ అనుమతి లభించిందన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి 23న సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 8978905817, 9110737231, 8639191245 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

గిరిజనుల విద్యపై..అంటి ముట్టనట్లు ఐటీడీఏ

పిల్లల విద్య కోసం తల్లిదండ్రులే వాలంటీర్ ఏర్పాటు



నవతెలంగాణ-వెంకటాపురం

గిరిజనుల విద్యపై అంటి ముట్టనట్లు గా ఐటీడీఏ వ్యవహరిస్తుందని బర్లగూడెం సర్పంచ్ కోరసా నరసింహమూర్తి అన్నారు. శనివారం చిరుతపల్లి జీపిఎస్ పాఠశాల,బాలికల ఆశ్రమ పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ ,సర్పంచి నర్సింహామూర్తి పాల్గొన్నారు. విద్యార్థుల సామర్థ్యం,వసతిగహల్లో అందుతున్న విద్యవసతుల పై విద్యార్థుల ను,వారి తల్లిదండ్రుల ను ఆడిగితెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ..చిరుత పల్లి గిరిజన ప్రాథమిక పాఠశాల లో 45 మంది విద్యార్థులు ఉన్నారన్నారు.వారికి ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే ఉన్నారన్నారు.మరో ఉపాధ్యాయుల ను నియమించాలని పలుమార్లు ఐటీడీఏ డి డి పొశం దష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదన్నారు. ఏజన్సీ పాఠశాలల పై ఐటీడీఏ పిఓ అంకిత్ పర్యవేక్షణ లోపం కారణంగా నే ఉన్నతాధికారుల ఇష్టారాజ్యంగా మారిందని ఆరోపించారు.ఆ కారణంగా నే గిరిజన పేదలకు విద్య అందకుండా పోయింది అన్నారు. రూ.1లక్షా ఇరవై వేల రూపాయలు 1 విద్యార్థికి కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం లెక్కలు చెబుతుందన్నారు.కానీ సౌకర్యాల లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని అన్నారు. చిరుతపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులు ఉంటే ఒక్క ఉపాధ్యాయురాలు ఒకటి నుండి ఐదు తరగతులకు ఎలా బోధిస్తారని ఆయన డిడి పోశం ని ప్రశ్నించారు. బడిలా కాదని బందెల దొడ్డిలా ఉందన్నారు. మూడు నెలల నుండి ఆదివాసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందటం లేదన్నారు. దీనికి ఐటీడీ ఏ పి ఓ అంకిత్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సామర్థ్యలను పరీక్షించగా ఆంగ్లం చదవడం రాయడం లో, గణితం చేయడం లో వెనకబడి ఉన్నారు అని తెలిపారు. ప్రభుత్వం పట్టించు కొక పోవడం తో సర్పంచి సూచన మేరకు ప్రతి విద్యార్థి తల్లితండ్రులు ఒక్కొక్కరు 200 రూపాయలు ఇచ్చి మరొక విద్యా వాలంటీర్ ని పెట్టుకుంటామని తీర్మానం చేసుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయుడు సపక నాగరాజు మిగతా ఉపాధ్యాయులు, తల్లితండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఇటీవల మృతి చెందిన దామరవాయి గ్రామానికి చెందిన మోరే రాంబాబు దశదినకర్మకు శనివారం సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాంబాబు మతి చెందిన బాధాకరమని అన్నారు. అనంతరం ఇటీవల బైక్ ఆక్సిడెంట్ లో గాయమై ఇంటిలో అనారోగ్యంతో వైద్యం పొందుతున్న అంకంపల్లి సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజు కుటుంబాన్ని పరామర్శించారు. సావిత్రి బాలరాజులు తొందరగా కోలుకోవాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి, విద్యార్థి విభాగం ములుగు జిల్లా అధ్యక్షులు కొప్పుల రవి, దామరవాయి మాజీ సర్పంచ్ ఇటుకారి ఎల్లమ్మ, గ్రామ పెద్దలు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణా రాష్ట్ర మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో పని చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి జీవో 60 అమలు చేస్తున్నారు కానీ అదే స్కూల్ అనుబంధ హాస్టల్ లో పని చేస్తున్న సిబ్బంది,కార్మికులకు మాత్రం జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వడం లేదని అన్నారు. నిర్దిష్ట జాబ్ చార్ట్ అమలు చేయకుండా 24 గంటలు పని చేయిస్తున్నారు. ప్రసూతి సెలవులతో పాటు ఇతర అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలి అన్నారు. మోడల్ స్కూల్ తరహాలోనే జీఓ 60 ప్రకారం కేర్ టేకర్ కి రూ.22,750, ఏఎన్ఎం కి రూ.19,500,వాచ్మెన్,హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, రూ.15600 వేతనాలు పెంచాలని,అందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. 5 నెలల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని,24గంటల పని విధానం రద్దు చేసి 8గంటల డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ,సెలవులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యము కల్పించాలని,హాస్టల్ పిల్లలకి సరిపడు మందులు ఏఎన్ఎం లకు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కవిత, కె స్వాతి, సమత, పి లక్ష్మి, కమల, సమ్మక్క జీ సుధ, ఏ సమ్మక్క పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలి



నవతెలంగాణ- ములుగు

విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ఆదర్శ పాఠశాలల బండారు పల్లి లో ఇంఛార్జి ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగిన తల్లి తండ్రుల సమావేశంలోముఖ్య అతిథి గా జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం లో ప్రతి రెండూ నెలలకు ఒకసారి ఖచ్చితంగా తల్లి తండ్రుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు గురించి చర్చించి గైర్హాజరు అయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లి తండ్రుల కు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల లో నెలవారీగా నిర్వహించే పరీక్షల ఫలితాల ను ఈ సమావేశం లో వివరించి వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వీరికి అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా వండేల తాజా కూరగాయలు నాణ్యమైన దినుసులను వాడేలా పరిశుభ్ర వాతావరణంలో వంట చేస్ విధంగా ఎస్ఎమ్సి బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల అభ్యసన ఫలితాల సాధన కోసం ఉన్నతి కార్యక్రమం అమలు చేయడం జరుగుతుంది అని చెప్పారు.10 వ తరగతి విద్యార్థుల మంచి ఫలితాల కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్య అనే కార్యక్రమం ప్రారంభం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల భర్తీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో వివిధ శాఖలో కారుణ్య నియామకాలను కలెక్టర్ శశాంక పూర్తి చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ మరణించిన వారి కుటుంబంలోని అర్హులకు నేడు జిల్లా కలె క్టర్ కె.శశాంక నియామక పత్రాలను అందజేశారు.మొత్తం 17 మంది అభ్యర్థులను రెవిన్యూ,పంచాయతీరాజ్, స్టేట్ ఆడిట్, గ్రౌండ్‌వాటర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, మిషన్ భగీరథ, రోడ్లు భవనాల శాఖ పశుసంవర్ధక శాఖల్లో కారుణ్య నియామకం ద్వారా జూనియర్ అసిస్టెంట్‌లుగా 14 మందిని కార్యాలయ సబార్డినేట్‌లుగా (3)ని కేటాయించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియామకం పొందిన వారు ఉద్యోగ విధుల్లో బాధ్యతాయుతంగా పని చేయాలని, నేరుగా నియామకం అయిన అభ్యర్థుల కంటే మిన్నగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్,ఏ.ఓ వెంకటరమణ,సి సెక్షన్ అధికారి సునీల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రమైనలోని శ్రావణ మాసంలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునే భక్తుల కోసం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శనివారం రామాల యం వద్ద ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుమూల మండల కేంద్రంలో భక్తుల కోసం ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహింప తలపెట్టిన చిట్టిమళ్ళ కృష్ణమూర్తిని, భోజన కమిటీ నిర్వాహకులను, దాతలను ఆయన అభినందించారు. ప్రతి శనివారం ఈ అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాలకుర్తి రాజన్న, బోనగిరి నాగరాజు, బోనగిరి శ్రవణ్ కుమార్,అంచూరి యుగేందర్,ఇమ్మడి అశోక్,గందె సీతారాములు, రేవూరి రమేష్,అంచూరి శ్రీనివాస్, బెలిదె పూర్ణచందర్,గందె సోమన్న, ఉమ్మడి జిల్లా జిల్లా ఆర్యవైశ్య మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జొన్నలు రాజేశ్వరరావు నాయకులు పార్శికమల్ సోమశేఖర్ వెంకటరమణ, బెల్దెసతీష్ జఫర్‌గడ్ సర్పంచ్ నర్సింగరావు పాల్గొన్నారు.

సిడిఎఫ్ నిధులు మంజూరు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి ముజీపద్దీన్ ఆధ్వర్యంలో శనివారం జామా మసీద్ కమిటీ సభ్యులు హనుమకొండలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల కేంద్రంలోని కబ్రస్థాన్(మసీదు) కి ప్రహరీ గోడ మసీద్ అభివృద్ధి కోసం సిడిఎఫ్ నిధులు కోరగా. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెంటనే స్పందించి సీడీఫ్ నిధుల నుండి 20లక్షల మంజూరు చేయడం జరిగింది. మసీదు కమిటీ సభ్యులు%ఙ%ముస్లిం సోదరులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కతజ్ఞతలు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అఖిల్ మైనోద్దిన్, మహబూబ్ హోలి, దస్తగిరి, జాఫర్, అబ్బాస్ ఖాన్, షన్ పాషా, ముక్తర్ హోలి, యాకుబ్ పాషా, బాబు, అజ్జు, ఆలిం, ఫాహిం ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను వినియోగించుకోవాలి : సిహెచ్. శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య అన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకత, ఓటు నమోదు కార్యక్రమం పై నిర్వహించిన, 5కె రన్ ను శనివారం జనగామ చౌరస్తాలో జెండా ఊపి ప్రారంభించారు. జనగామ చౌరస్తా, నుండి ప్రారంభమై బతుకమ్మ కుంటలో రన్ ముగిసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఐ ఓట్ ఫర్ షఉర్‌లి/ నేను ఖచ్చితంగా ఓటు వేస్తానుఅనే నినాదంతో జిల్లాలోని మూడు నియోజకవర్గ కేంద్రాలలో ఈ 5కె రన్ నిర్వహించమన్నారు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఇప్పటికే మూడు నియోజకవర్గాలలో ఓటరు నమోదు ప్రక్రియ అవగాహన కోసం ప్రత్యేక వాహనాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని, జనగామ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, ఆర్డీవో మురళీకృష్ణ, ఏసిపి దేవేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, తాసిల్దార్ మహిపాల్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, నాగబాబు,వార్డు కౌన్సిలర్లు, డిప్యూటీ తాసిల్దార్ శంకర్, విద్యార్థిని, విద్యార్థులు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తును నిర్ణయించుకునే నిర్ణేతలుగా యువత

జిల్లా కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన దని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరముల యువత ఓటు హక్కు పొందేందుకు గాను వారిలో స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 5కే రన్ ను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఆయుధమని, ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్య భూమికను పోషిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి, యువకులు ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కు నమోదు శాతాన్ని పెంచాలన్నారు.ఎన్నికలలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకునేందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వృథా కారాదన్నారు.ఓటు యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకే ఈ ఫైవ్ కే రన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, మన స్వాతంత్ర్య సమరయోధులు ప్రజాస్వామ్యం ద్వారా మనకు ఇచ్చిన గొప్ప అవకాశం ఓటు హక్కు అని దానిని ఉపయోగించి దేశ భవిష్యత్తును మనమే నిర్మించుకోవచ్చని అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే సామాజిక బాధ్యతగా మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకునే నిర్ణేతలుగా మనము ఓటును నమోదు చేసుకోవడం విలువలతో కూడిన ఓటును వినియోగించుకోవడం మన అందరి మీద ఉన్న బాధ్యత అని అన్నారు. 5కె.రన్‌లో యువతతో పాటు పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ తమ రోజువారి రన్‌తో శారీరక శ్రమతో ఫిట్‌గా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఓట్ ఫర్ స్యూర్‌లి అనే నినాదంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 5కె రన్‌లో యువత ఉత్సాహంగా పాల్గొనడం విశేషం అన్నారు. ఓట్ ఫర్ ష్యుర్ అనే నినాదంతో 5కెరన్‌లో పాల్గొన్న యువతను ఉద్దేశించి ఎస్.పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉన్నందున 18 సంవత్సరాల వయసు కలిగిన యువత ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమైన 5 కె.రన్ ఇందిరా గాంధీ స్టాచ్యూ నుండి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ నుండి వ్యవసాయ మార్కెట్ జంక్షన్ వద్దకు అక్కడి నుండి జూనియర్ కళాశాల వద్దకు కొనసాగింది. ఇందులో పాల్గొన్న యువతకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులుగా 10వేలు,6 వేలు,4 వేలుగా బాలుర, బాలికల విభాగాల నుండి ముగ్గురు చొప్పున ఎంపిక చేసి కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల వయసు నిండిన యువతకు ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు ఫారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ ఆర్డిఓ అలివేలు మున్సిపల్ కమిషనర్ కే ప్రసన్న రాణి జిల్లా అధికారులు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫైవ్ కే రన్‌లో పాల్గొన్న తహసిల్దార్

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశాంక ఎస్పీ సతీష్ చంద్ర పవర్, ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై జరిగిన ఓటు హక్కు వినియోగం కార్యక్రమంలో శనివారం ఉదయం గూడూరు తాసిల్దార్ ఎం అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు గ్రామాలలో అవగాహన పెంపొందించాలని అన్నారు. ఓటు హక్కు నమోదులో ఎలాంటి తప్పులు ఉన్న సవరణ కూడా చేసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువకులు ఓటు హక్కులు వినియోగించుకోవాలని సూచించారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి

సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

యువత చెడు మార్గంలో పోకుండా స్వయంశక్తితో ఏదో ఒక ఉపాధి ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని సర్పంచ్‌లు బీరవెల్లి యాదగిరి రెడ్డి చింతకుంట్ల యాకన్న మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గాయత్రి సెల్ వరల్డ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అది ఒకరు చెడు మార్గం నడవకుండా సన్మార్గంలో నడవాలని దానిలో భాగంగా ఉపాధి కోసం వివిధ ఒక మంచి మార్గాన్ని ఎంచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.

ఈ సెల్ వరల్డ్‌లో అన్ని రకాల రీఛార్జిలు చేయబడునని అన్ని రకాల ఫోన్లు దొరకబడును అని అన్నారు. మంచి అవకాశాన్నించుకొని ముందుకు సాగుతున్నందుకు వారిని అభినందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి వార్డు సభ్యులు బొల్లు మురళి, కారం ప్రశాంత్, నాయకులు కొమరికుంట్ల మొనేందర్, సట్ల యాకన్న, ఆకుల కొమురయ్య, ప్రొప్రైటర్ రాపాక స్వప్న, రమేష్ రాపాక చందు, ఈదునూరి మహేశ్వరి, శ్రీను నిమ్మల విజయలక్ష్మి, బిక్షం బొడ్డు మాధవి, అజీమ్ ప్రవీణ్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-జనగామ

ఆదివాసి లంబాడీల తెగల మధ్య మరో వివాదానికి చిచ్చుపెట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సేవాలాల్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షుడు ధారావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో సేవాలాల్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులు వర్గీకరణ చేస్తాం వ్యాఖ్య చేయడం గిరిజనులు అవమానించడమే అని అన్నారు.గిరిజన తెగలను వేరు చేసే విధంగా గిరిజన ఐక్యతను బలహీనపరచాలని రెండు తెగల మధ్య విద్వేష వైఖరిని సష్టించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు.కులాల తెగల మధ్య చిచ్చు పెట్టే విధంగా తమ కులాల గురించి అవగాహన రహితంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటుఅని విమర్శించారు.రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతటి నీచ రాజకీయానికి దిగజారడం ఇదిసమంజసం కాదని అన్నారు.ఎస్సీల వర్గీకరణ విషయంలో మీ కాంగ్రెస్ పార్టీ వైఖరి మీ అభిప్రాయాన్ని ఇంతవరకు స్పష్టత పై ప్రయత్నం చెయ్యలేదు అన్నారు.మరో రాజకీయ కుట్ర కోణంలో భాగంగానే ఎస్టీ వర్గీకరణ తెరపైకి తీసుకురావడం అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ చిత్తశుద్ధి ఉంటే గిరిజన జాతి మీద ప్రేమ ఉంటే గిరిజనుల అభ్యున్నతికి రాజకీయాల్లో జనాల ప్రతిపాదికన టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజనులపై మీరు ఇదే వైఖరితోని కొనసాగుతూ ఉంటే గిరిజన తండాల్లో కాంగ్రెస్ నాయకులను తిరుగనివ్వకుండా అడ్డుకుంటామన్నారు.వచ్చే ఎలక్షన్ తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు ధరావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు బిక్షపతి నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు బానోత్ ప్రశాంత్, సేవాలాల్ విద్యార్థి నాయకులు నాయకుడు అనిల్ కుమార్, ధరావత్ రవి, ధరావత్ వినోద్ కుమార్, భానోత్ వినోద్ కుమార్, బానోతు సుమన్, బానోత్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమగ్ర అభివృద్ధికై సమర భేరి సైకిల్ యాత్ర

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం



నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి 21 తేదీ వరకు సమర భేరి సైకిల్ యాత్ర 4వ రోజు విజయ వంతంగా శనివారం మండల కేంద్రము చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సైకిల్ యాత్రను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించింది. కానీ అధికారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఈ జిల్లాకు మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదని కనీసం వారు బాధలను పట్టించుకోవడం లేదన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు మాత్రం. ఆకాశాన్నంటుతున్నాయి. విద్యార్థులకు మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంలో విఫలమయ్యారన్నారు. పేద విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. నేడు జిల్లాలో ఉన్న హాస్టల్స్ సమస్యలకు నిలమాలుగా మారాయి. ప్రభుత్వ విద్యా సంస్థలో మరింత దారుణంగా తయారు చేశారని ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస వసతులు కూడా లేకపోతే విద్యారంగం ఎలా అభివృద్ధి చెందుతుంది అన్నారు. జిల్లాలో కొత్తగా ప్రారంభించిన గురుకులాలకు ఇప్పటికి సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అరకొర వసతులతో నడుస్తున్నాయన్నారు. గత అనేక సంవత్సరాలుగా అద్దె భవనాలలో అరకొర లెక్చరర్స్, ఉపాధ్యాయులు, విద్యాభశిస్తున్నారని అన్నారు. వార్డెన్స్ కూడా సరిగ్గా కొన్ని హాస్టళ్లకు లేరని వాపోయారు. వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరోప్రక్క, ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలని మాట్లాడటం. సిగ్గు చేటు, విద్య వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసింది అన్నారు. ఈ యాత్రలో వచ్చిన సమస్యలపై ఈ నెల 21న జిల్లా కలక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు పొదల లవకుమార్, యకన్న, అర్జున్, రంజిత్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కుప్పలు తెప్పలుగా మద్యం దరఖాస్తులు

164 శాతం పెరిగిన దరఖాస్తుల వైనం

నాడు 15 30 దరఖాస్తులు నేడు 2571 దరఖాస్తులు

పెద్దవంగరకు అత్యధికంగా 117 దరఖాస్తులు

మానుకోట షాప్ నెంబర్ టు అత్యల్పంగా 25 దరఖాస్తులు

భారీగా ప్రభుత్వ ఉద్యోగుల బినామీలు

దరఖాస్తుల రూపంలో 51 కోట్ల 42 లక్షల ఆదాయం

ఒక్కొక్క షాపుకు మినిమం 25 పైగా దరఖాస్తులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో మద్యం దుకాణాలు దాగించుకోవడం కోసం వ్యాపారులు పోటీపడ్డారు కుప్పలు తిప్పలుగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి గతంలో ఉన్న వ్యాపారులతో పాటు కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్లు అధికారులు బినామీలతో రంగ ప్రవేశం చేశారు దాంతోపాటు అక్రమ బెల్లం దందా చేసే మూటలు బియ్యం గుట్కా మట్కా అంబర్ పాన్ పరాగ్ మూటలతోపాటు మహిళలు కూడా భారీ సంఖ్యలోనే దరఖాస్తులు దాఖలు చేశారు.అధికారపార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు సర్పంచ్లు ఎంపీటీసీలు పిఎసిఎస్ పాలకమండలి సభ్యులు తమ బినామీలను రంగంలోకి దించినట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తం 59 వైన్స్‌లగాను 2021లో 1530 దరఖాస్తులు రాగా ఈసారి 2571 దర ఖాస్తులు వచ్చాయి. గతంతో పోలిస్తే 164% దరఖాస్తులు పెరిగాయి. ప్రభుత్వానికి ఒక్క మహబూబా జిల్లా నుంచి దరఖాస్తుల రూపంలో 51 కోట్ల 42 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. రాత్రి 12:30 గంటల వరకు దరఖాస్తులు స్వీకరణ కొనసాగింది. ఈ దరఖాస్తులను 21వ తేదీన సోమవారం మహబూబాబాద్‌లోని అనుబాలాజీ ఫంక్షన్ హాల్‌లో కలెక్టర్ ఎక్సైజ్ అధికారుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వైన్స్ షాపులను కేటాయించనున్నారు. ప్రధానంగా మహబూబాబాద్ జిల్లాలో మద్యం దందా విచ్చలవిడిగా కొనసాగుతుండడంతో అన్ని రకాల వ్యాపారులు ఇందులో పెట్టుబడుట పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారు. గత కొంత కాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కూడా ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఈసారి రియల్ వ్యాపారం కొద్దిగా మందగించడంతో ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు మద్యం వైన్స్ దక్కించుకోవడానికి భారీగా దరఖాస్తులు కొనుగోలు చేశారు. జిల్లాలో అత్యధికంగా పెద్దవంగర మద్యం దుకా ణానికి 117 దరఖాస్తు లాగా అత్యల్పంగా మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజార్లో ఉన్న నెంబర్ 2 షాప్‌కి 25 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి.జిల్లాలో 59 మద్యం షాపులు ఉండగా అన్ని షాపులకు 25 కంటే ఎక్కువగానే దరఖాస్తులు చేశారు.

సిండికేట్లే పెరిగారు....

గత ఏడాది కొద్దిమంది వైన్సీ యజమానులకు దుకాణాలు రాలేదు అప్పటికే మద్యం వ్యాపారంలో ఉన్న వ్యాపారులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో వైన్ షాప్ వచ్చిన వారిని నానా విధాలుగా బదిలాడి 60 70 80 లక్షలకు వైన్స్ లు కొనుగోలు చేశారు మద్యం షాప్ పొందిన వారు అనేక ఆంక్షలు పెట్టి అమ్ముకున్నారు.ఈ తలనొప్పి తమకు ఎందుకు అని భావించిన మద్యం వ్యాపారులు భారీగా దరఖాస్తులు కొనుగోలు చేశారు ఇప్పటికే మద్యం వ్యాపారంలో ఉన్న నిక్కర్ వ్యాపారాలు ఒక్కొక్కరు సుమారు 25 వరకు దరఖాస్తులు కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది ప్రాంతాలు వారిగా కులాలు, మతాలు వ్యాపారాలు వారిగా సిండికేట్లు పుట్టుకు వచ్చాయి. వేరువేరుగా దరఖాస్తు వేస్తే నష్టపోతామని భావించిన వ్యాపారులు ఉమ్మడిగా రహస్య ఒప్పందాలు చేసుకొని సిండికేట్గా మారి మద్యం షాపులకు దరఖాస్తులు దాఖలు చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులు పెట్టుబడులు...

మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు బినామీల పేరుతో మద్యం లైసెన్స్ లో దక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేసినట్లు ప్రచారం జరుగుతుంది శాఖలకు చెందిన ఉద్యోగులు తమ దూర బంధువులు చుట్టాలు స్నేహితుల పేరుతో దరఖాస్తులు చేసి వైన్స్‌ని దక్కించుకోవడానికి పోటాపోటీ పడ్డారు.చివరి రోజు శ్రావణ శుక్రవారం కావడంతో అత్యధికంగా 1200 వరకు దరఖాస్తు దాఖలు అయ్యాయి ప్రధానంగా వివిధ శాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారాలు తమ బ్లాక్ మనీని మద్యం దండాలు పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపారు. తమ బినామీల పేరుతో వైన్స్ లైసెన్స్‌లకు దరఖాస్తు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సీక్రెట్‌గా వినామీలపై పెట్టుబడి పెట్టి చేతులు కాల్చుకున్న సంఘటన కూడా లేకపోలేదు.పెట్టుబడిదాలను బినామీలు మంచిన ఘటనలు కూడా లేకపోలేదు వారి మధ్య రాసుకున్న ఒప్పందాలకు చట్టబద్ధత లేకపోవడంతో తేలు కుట్టిన దొంగలుగా మిగిలిపోయినట్లు సమాచారం. గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధుల వద్ద ఆ పంచాయతీలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

అక్రమ వ్యాపారులు...

మద్యం వ్యాపారంలోకి అక్రమ దందా వ్యాపారంలో భారీగా దరఖాస్తు చేసినట్టు తెలుస్తుంది జిల్లాలో ఉన్న నల్ల బెల్లం ముఠాలు బియ్యం అక్రమ వ్యాపారులు గుట్కా అంబర్ పాన్ పరాగ్ వ్యాపారులతోపాటు అక్రమ కలప వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులుఅక్రమంగా అవినీతిని దండుకునే ప్రభుత్వ ఉద్యోగులు తమ బ్లాక్ మనీని మద్యం అందాల పెట్టడానికి ఆసక్తి చూపినట్లుగా ప్రచారం జరుగుతుంది. అక్రమ వ్యాపారులు వెనుక ఉండి తమ బినామీలను ముందుకు పంపించినట్లుగా ప్రచారం జరుగుతుంది

గిరిజనుల హక్కులకై గర్జించి అమర వీరుడు గా నిలచిన 'రావూజీ'

సీపీఎం అధ్వర్యంలో నేడు 20వ వర్థంతి



నవతెలంగాణ-గార్ల

గిరిజనులు, అణగారిన వర్గాల ప్రజల హక్కులపై రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్ పార్టీకి కంటి మీద కునుకు లేకుండ చేసిన రావూజీని చూసి ఓర్వ లేని కాంగ్రెస్ పార్టీ గుండాల చేతిలో అసువులు బాసిన అమరవీరుడు రావూజీ. మండలంలో ప్రత్యేకించి బుద్దారం పంచాయతీలో సిపిఎం సీనియర్ నాయకులు, ఆదర్శ కమ్యూనిస్టుగా పేరు తెచ్చుకున్న అమరుడు తాళ్లూరి నరసింహారావు (నర్సయ్య) తరువాత అంతటి పేరు సంపాదించుకున్న వారిలో ఇస్లావత్ రావూజీ ఒకరు.రావూజీ 1988లో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పని చేస్తూ తాళ్లూరి నరసింహారావు, పోటు వీరభద్రంల సహకారంతో,కె.ఈశ్వర్ లింగం, యం.గిరిప్రసాద్‌ల ప్రోత్సాహంతో సిపిఎం పార్టీలోకి వచ్చారు.వెంకటాపురం తండా, బుద్దారం తండా,కంసాలి తండాలతో పాటు మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు చేస్తూ సిపిఎం మండల కమిటీలోకి ఎన్నిక కాబడ్డారు.స్వగ్రామమైన వెంకటాపురం తండా శాఖ కార్యదర్శిగా పని చేస్తూ 2001లో పంచాయతీ వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికై, బుద్దారం ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాబడ్డారు.ఈ ప్రాంతంలో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికితీయడంలో సిపిఎం, గిరిజన సంఘాల అధ్వర్యంలో జరిగిన భూ పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. సుమారు గా 60 ఎకరాల భూమిని గిరిజనులకు, 60 మంది దళితులు, గిరిజనులకు ఇండ్ల స్థలాలు పంచడంలో రావూజీపాత్ర మరువలేనిది.ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంతంలో పార్టీ విస్తీర్ణతకు ఎనలేని కృషి చేశారు.బుద్దారం పంచాయతీలో వరుసగా 2001,2006లో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో సిపిఎం గెలుపొందగా జీర్ణించుకోలేని కాంగ్రెస్ గుండాలు ఆగస్టు 20వ తేదీన పంచాయతీ గురించి మాట్లాడు దాం అని నమ్మించి గ్రామ శివారులో అతి కిరాతకంగా హత్య చేశారు.భౌతికంగా రావూజీ లేనప్పటికీ ఆయన చేసిన భూ పోరాటాలు, ఇతర సమస్యల పరిష్కారానికి చేసిన కృషి, ఆశయాలు నేటికీ ఈ ప్రాంతంలో చర్చంశనియంగా నిలుస్తోంది.

నేడు సిపిఎం అధ్వర్యంలో 20 వర్ధంతి

రావూజీ జ్ఞాపకార్థంగా వెంకటాపురం-డోర్నకల్ క్రాస్ రోడ్డు కూడలిలో నిర్మించిన ఇస్లావత్ రావూజీ స్థూపం వద్ద ప్రతి సంవత్సరం లాగానే నేడు కూడా రావూజీ వర్ధంతి వేడుకలను సిపిఎం, గిరిజన సంఘాల అధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు యం.గిరిప్రసాద్‌లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న వర్ధంతి సభలో మండల కమిటీ, శాఖ కమిటీ సభ్యులు,ప్రజా సంఘాల జిల్లా, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు,గిరిజనులు, దళితులు హాజరై ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.

మానుకోటలో జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి మరియు శిక్షణ శాఖ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో లిస్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్‌లి వరంగల్ కంపెనీ నందు లిలోన్ ఆఫీసర్‌లి గా పనిచేయుటకు ఇంటర్ ఆపైన విద్యార్హతగా కలిగిన అభ్యర్థుల (పురుషులకు మాత్రమే)కు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 22న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబాబాద్‌లోని రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 25 నందు గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు పైన తెలిపిన అడ్రస్ నందు జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరినారు. మరిన్ని వివరాలకు సంస్థ హెచ్ఆర్ చైతన్య 8520055375 ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరని తెలిపారు.

సంక్షేమ పథకాలకు దూరమవుతున్న పేద ప్రజలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలకు పేద ప్రజలు దూరం అవుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువనున్న పేద, మధ్యతరగతి ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం, పాత రేషన్ కార్డులో చేర్పులు మార్పుల కోసం, పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుని ఏండ్లు గడిచిన మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలలో ప్రతి దరఖాస్తులో రేషన్ కార్డ్ తప్పనిసరి అని పేర్కొన్న సర్కారుకు నూతన రేషన్ కార్డును మంజూరు చేయాలని తెలియదా అని ప్రశ్నించారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ పథకాలైన గహలక్ష్మి, బీసీ రుణాలు తదితర పథకాలకు దూరం అవ్వడంతో పాటు ప్రతినెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే రేషన్ సరుకులు కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అర్హులు అన్ని విధాల నష్టపోతున్నారని వాపోయారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన రేషన్ కార్డులను, పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డెబోయిన లక్ష్మీ నర్సయ్య, పిన్నోజు బాలా చారి, జూకంటి రవి, శ్రీను,ఉపేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

సిఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన మహిళ వరలక్ష్మీపై దాడి చేసి తీవ్రంగా చిత్రహింసలు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో శనివారం తాసిల్దార్ కార్యాలయం ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ టీపీసీసీ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నారు వెంకట్ మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టి ఘటన తీసుకెళ్లాలని కోరారు. హైదరాబాదు అమీర్పేటకు చెందిన గిరిజన మహిళ వరలక్ష్మీ తన కూతురు వివాహం కోసం తన బంధువుల ఇంటికి వెళ్లి 3 లక్షల రూపాయలు తీసుకొని తిరిగి నడుచుకుంటూ వస్తుండగా ఎల్బీనగర్ చౌరస్తాలో పోలీసులు ఆపి అసభ్యకరంగా ప్రవర్తించి జీపు ఎక్కించుకొని ఆమె వద్దనున్న మూడు లక్షల రూపాయలు బంగారు ఆభరణములు గుంజుకొని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి రాత్రి తెల్లవారులు నిర్బంధించి ఆమెపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చెప్పరానిచోట్ల లాఠీలతో కొట్టి గాయపరచడం, ఇది భరించరాని చర్య ఉన్నారు . తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేని ప్రభుత్వాన్ని నడుపుతున్న సర్కారులో భాగస్వాములుగా ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి. అలాగే గిరిజన మహిళపై దాడికి పాల్పడిన పిఎస్, సిఐ, ఎస్ఐని, ఇతర సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం,అలాగే బాధితురాలైన వరలక్ష్మికి ఆమె మూడు లక్షల రూపాయలు బంగారు ఆభరణతో పాటుగా 25 లక్షల రూపాయల కాంపెన్సేషన్ ,ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల లక్ష్మికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల మాజీ జడ్పిటిసి సభ్యులు జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, మహబూబాబాద్ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, భూక్య అశోక్,కొత్త యుగంధర్, వెంకటాచారి, మహిళా నాయకురాలు భూక్య విజయ తదితరులు పాల్గొన్నారు

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వాన

నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం (సెప్టెంబర్ 27) సందర్భంగా అందజేయనున్న అవార్డుల కోసం అర్హులైన పర్యాటక సంబంధ రంగాల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. 21 విభాగాల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ స్టేట్ టూరిజం అవార్డు కోసం ఎక్సలెంట్ ఇన్ రైటింగ్, పబ్లికేషన్, బెస్ట్ ఫిల్మ్ ఇన్ తెలంగాణ టూరిజం, హెరిటేజ్, బెస్ట్ ట్రావెల్ ఏజెంట్లు, స్టార్ హెూటల్స్ కేటగిరిలో 3 అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆగస్టు 31వ తేదీలోగా పర్యాటక శాఖ కార్యాలయంలో స్వయంగా లేదా పోస్ట్ ద్వారా అందజేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 94408160650, 9440816069 నంబర్లలో సంప్రదించాలని కోరారు.


పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు.మండలంలోని పలు గ్రామాల్లోమ గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. అర్హులైన లబ్దిదారుల నుంచి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందాలంటే సొంత స్థలం ఉన్న లబ్ధిదారులై ఉండాలన్నారు. గ్రామాల్లో బండల ఇళ్లు, రేకుల ఇళ్లు, పూరి గుడిసెలు, ఎడ్ల కొట్టాలు, ఖాళీ స్థలాలు ఉంటే దరఖాస్తు చేసుకున్న మహిళలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో టీంలుగా ఏర్పడి గృహలక్ష్మి దరఖాస్తులను స్థానికంగా పరిశీలించి అవకతవకలు లేకుండా ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే మండల కార్యాలయంలో నివేదికలు పంపించాలని సూచించారు. పరిశీలనకు వచ్చే అధికారులకు లబ్ధిదారులు ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డులు, ఇంటి పన్ను రశీదులు, కుల, ఆదాయ, నివాస ధవీకరణ పత్రాలను చూపించాలన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి

సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేయడానికి సోమత లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కొరకు గహ లక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఈ పథకం కోసం ఇల్లు లేని అనేకమంది నిరుపేదలు అనేక ఆశలతో ఎదురు చూసి అతి తక్కువ సమయం ఇచ్చిన వ్యయ ప్రయాసాల కోర్చి వేలాదిమంది పేదలు అప్లై చేసుకున్నారని అప్లై చేసుకున్న ప్రతి వారికి అర్హులందరికీ గహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేసి మూడు లక్షల రూపాయలుగా కేటాయించిన దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని కప్పిపుచడం కోసం కొత్తగా గహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని ఇది కూడా అసలైన నిరుపేద లబ్దిదారులను విస్మరించి అనర్హులైన వారికే పెద్ద పీట వేయడం కోసమే ఈ పథకాన్ని తీసుకొచ్చారని విమర్శించారు.

గృహలక్ష్మి పథకం కేవలం మూడు రోజులే దరఖాస్తు చేసుకోవడం కోసం సమయాన్ని కేటాయించడంతో నిజమైన లబ్దిదారులకు తెలియక దరఖాస్తు చేసుకొని వారు చాలామంది ఉన్నారని అన్నారు. వైన్ షాపుల టెండర్ల కోసం 15 రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం నిరుపేదల సొద్దింటి కల కోసం గృహలక్ష్మి పథకం అని సంకలేగరేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూడు రోజులే దరఖాస్తు గడువు ఇవ్వటం ఏమిటని ఎద్దేవా చేశారు. అయిన వందలాది మంది నిరుపేదలు అప్లై చేసుకున్నారని మాకు అందుతాయో లేదో అని భయాందోళనలో నిరుపేదలు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అధికార పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులకే అప్పజెప్పడడం కారణంగా అర్హులకు కాకుండా అనర్హులకి లబ్ధి చేకూర్చే అవకాశాలు లేకపోలేదని అనుకుంటున్నారని. ఈ గృహలక్ష్మి పథకంలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే అధికారులు అధికార పార్టీ నేతలకు లొంగకుండా గృహ లక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సర్వే సమగ్రంగా నిర్వహించాలని అన్నారు.